
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 84 హైదరాబాద్ శుక్రవారం 17 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




# భూ భారతి

## ధరణి స్థానంలో కాంగ్రెస్ కొత్త పోర్టల్



- అమ్మ హస్తం పేరిట 9 నిత్యావసర సరుకులు
- ఉద్యోగులకు 25 శాతం పీఆర్సీ
- పాత పెన్షన్ విధానం అమలు
- ఆడపిల్ల పెండ్లికి 1,00116, తులం బంగారం
- రేషన్ లో సన్నబియ్యం.. విద్యార్థులకు ఫ్రీ ఇంటర్నెట్
- జర్నలిస్టులకు మెట్రో ఫ్రీ
- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కీలక అంశాలు?

హైదరాబాద్, తెలంగాణ వీణ : కాంగ్రెస్ మ్యానిఫెస్టో సిద్ధమైంది. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌చేతుల మీదుగా శుక్రవారం విడుదల కానున్నది. ఇప్పటికే ఆరు గ్యారంటీలతో ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. ఓటర్లను ఆకట్టుకునేందుకు మరిన్ని పథకాలతో మేనిఫెస్టో సిద్ధం చేసింది. ఆయా రంగాల్లోని చాలా మంది నుంచి పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. ఈ మేనిఫెస్టోలో ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి అప్ గ్రేడ్ యాప్ తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించబోతున్నట్టు తెలుస్తోం ది. గతంలో భూభారతి పైలట్ ప్రాజెక్టును అప్పటి కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భూముల వివరాలను సేకరించింది. డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా దానిని మళ్లీ తెస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుంది. ఇప్పటి వరకు ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీముల తోపాటు రేషన్ కార్డ్ హోల్డర్లకు సన్నబియ్యం అందించడంతోపాటు అమ్మ హస్తం పేరిట 9 నిత్యావసర సరుకులు ఉచితంగా అందిస్తామని హామీ ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది. అభయహస్తం పునరుద్ధరిస్తామని, ఎంబీసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపే చాన్స్ ఉంది. గ్రామాల్లోని వార్డు సభ్యులకూ గౌరవ వేతనం అందించే అంశాన్నీ మ్యానిఫెస్టోలో పెట్టినట్టు సమాచారం. జర్నలిస్టులకు మెట్రో లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పనుంది. ఇందుకోసం పాసులు జారీ చేయనున్నట్టు వివరించనుంది. మీడియా కమిషన్ ఏర్పాటు చేయనన్నట్టు తెలిపే అవకాశం ఉంది.

### ఉద్యోగులకు 25 శాతం పీఆర్సీ

ప్రభుత్వ ఉద్యోగులకు 25 శాతం పీఆర్సీని వెంటనే అమల్లోకి తీసుకువస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చినట్లు సమాచారం. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వనుంది. విద్యార్థులకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే హామీని మ్యానిఫెస్టోలో పెట్టినట్టు తెలిసింది. నిరుద్యోగులకుఉద్యోగాలు, ఆటో వాలాకు ఆర్థిక సాయం ఇంకా అనేక అంశాలను కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పొందుపర్చినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందనే పరిస్థితుల నేపథ్యంలో మేనిఫెస్టోను రెడీ చేసేందుకు కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు చాలా సమయం తీసుకున్నారు. ఆయా వర్గాలతో భేటీ అయ్యారు. ఇచ్చిన హామీలకు, రాష్ట్ర అర్థిక పరిస్థితులను అంచనా వేసుకున్నారు. సిద్ధం చేసిన మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేయనున్నారు.



## ఆ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్లే

### మతపిచ్చిలేపే బీజేపీని చెత్తకుప్పలో పారేయాలి

- కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ రాబంధుల రాజ్యం వస్తుంది
- రైతుబంధు ఇచ్చే బీఆర్ఎస్ కావాలో దళారుల రాజ్యం తీసుకొచ్చే హస్తం పార్టీ కావాలో తేల్చుకోండి
- ఆదిలాబాద్, నిజామాబాద్, బోధ్, నర్సాపూర్ ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

2 లో..


## నేడు తెలంగాణకు రాహుల్ రాక



5 నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన

కాంగ్రెస్ మ్యానిఫెస్టో విడుదల చేయనున్న మల్లికార్జున్ ఖర్గే

2లో..



## అమిత్ షా చేతుల మీదుగా మ్యానిఫెస్టో విడుదల

- ప్రజలకు మేలు చేసే అంశాలే మ్యానిఫెస్టోలో ఉన్నాయి
- గద్వాల్, నల్గొండ, వరంగల్ జిల్లాలో అమిత్ షా పర్యటన
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## అన్ని రంగాల్లో కేసీఆర్ సర్కార్ విఫలం

- తెలంగాణలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగింది
- కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వండి
- కేంద్ర మాజీ మంత్రి చిదంబరం



తెలంగాణలో అన్ని రంగాల్లోనూ కేసీఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం దుయ్యబట్టారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం బాగా పెరిగిందన్నారు. దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ అని అన్నారు. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని అన్నారు. గురువారం హైదరాబాద్ గాంధీభవన్ లో మీడియాతో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం మాట్లాడారు.. 2008

మిగతా 2లో..



## కేసీఆర్‌ను రాష్ట్ర పొలిమేర దాక తరమాలి

### టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

### సీఎం కెసిఆర్, మంత్రిమల్లారెడ్డిలు కబ్జాలు , కోట్లు కొల్లగొట్టారు

2 లో..

## వరల్డ్ కప్ ఫైనల్‌కి ఆసీస్

- ఈడెన్ గార్డెన్స్ లో హోరాహోరీగా వరల్డ్ కప్ సెమీఫైనల్
- 3 వికెట్ల తేడాతో నెగ్గిన ఆస్ట్రేలియా
- ఈ నెల 19న వరల్డ్ కప్ ఫైనల్
- అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో టీమిండియా x ఆస్ట్రేలియా



8లో..

## తెలంగాణ పై చిదంబరం దుష్ప్రచారం

మంత్రి హరీష్ రావు కౌంటర్





2లో..

# నేడు తెలంగాణకు రాహుల్ రాక

తెలంగాణ వీణ, హైదరాబాద్, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు మరో రెండు వారాల సమయం మాత్రమే ఉండటంతో ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ విస్తృతం చేసింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణకు రానున్నారు. గురువారం ఒక్క రోజే 5 నియోజకవర్గాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఉదయం 10గంటలకు ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న రాహుల్ , అక్కడ నుంచి 11 గంటలకు పినపాక చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పినపాకలో నిర్వహించే రోడ్ షో, కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్ లో నర్సంపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు అక్కడే ప్రచారం నిర్వహిస్తారు. నర్సంపేట నుంచి రోడ్డు మార్గం ద్వారా వరంగల్ ఈస్ట్ చేరుకోనున్న రాహుల్, సాయంత్రం 4 గంటలకు పాదయాత్రలో పాల్గొంటారు. వరంగల్ ఈస్ట్ నుంచి వెస్ట్ కు వెళ్లనున్న ఆయన సాయంత్రం 6:30 గంటలకు రోడ్డుమార్గం ద్వారా హైదరాబాద్ రాజేంద్రనగర్ రానున్నారు. అక్కడ పార్టీ నేతలతో సమావేశం అనంతరం తిరిగి ఢిల్లీ తిరిగి వెళ్తారు. ఇదిలావుండగా గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విడుదల చేయనున్నారు. ఇందుకోసం బెంగుళూర్ నుంచి హైదరాబాద్ కు ఆయన చేరుకోనున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి గాంధీభవన్ కు వచ్చి ఉదయం 11 గంటలకు మ్యానిఫెస్టో విడుదల చేస్తారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ శివారు కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ లోని కాంగ్రెస్ బహిరంగ సభలో ఖర్గే పాల్గొని ప్రసంగిస్తారు. రాత్రికి హైదరాబాద్ లోనే బస చేసి, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తిరిగి బెంగళూరు వెళ్తారు.

# అమిత్ షా చేతుల మీదుగా మ్యానిఫెస్టో విడుదల


తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఈనెల 18న కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని ఆయన చెప్పారు. మ్యానిఫెస్టోలో ప్రజలకు మేలు చేసే హామీలను పొందుపరిచామని ఆయన వివరించారు. బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశామన్నారు. గద్వాల్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో జరిగే ఎన్నికల సభల్లో కేంద్రమంత్రి అమిత్ షా పాల్గొంటారని ఆయన చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గురువారం సికింద్రాబాద్ లో జరిగిన బీజేపీ బైక్ ర్యాలీలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ళుగా కుటుంబ పాలనను సాగిస్తోన్న కేసీఆర్ ను గద్దె దించాలని పిలుపునిచ్చారు. పేదలకు ఇళ్ళు నిర్మించడంలో నిర్లక్ష్యం వహించిన సిఎం కేసీఆర్, ఫ్యామిలీకి మాత్రం ఫామ్ హౌస్ కట్టించుకున్నారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలను దొంగ హామీలతో మభ్యపెడుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కేసీఆర్ ను ఇంటికి పంపించి బీజేపీకి అధికారం కట్టబెట్టాలని ఆయన కోరారు.

# అన్ని రంగాల్లో కేసీఆర్ సర్కార్ విఫలం

నుంచి తెలంగాణతో తనకు అనుబంధం ఉందన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి 2009 డిసెంబర్ 9న చేసిన ప్రకటన తనకు గుర్తుందని చెప్పారు. తెలంగాణలో పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు అధికమయ్యాయని, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. వ్యాట్ ఎక్కువగా వసూలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని విమర్శించారు. తెలంగాణ నిరుద్యోగ రేటు 7.8 (పురుషులు0, 9.5 (మహిళలు)గా ఉందన్నారు. గ్రామీణ నిరుద్యోగ రేటు జాతీయ సగటు కంటే అధికంగా తెలంగాణలోనే 15.1 గా ఉందన్నారు. తెలంగాణలో 1.91 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆయన విమర్శించారు. టీఎస్పీఎస్సీ లో 22 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకున్నారని , వారికి నిరుద్యోగ భృతి చెల్లించడంలో కేసీఆర్ సర్కార్ విఫలమైందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులు 3.66 లక్షల కోట్లుకు పెరిగిందన్నారు. ఏటేటా అప్పులు భారీగా పెరిగిపోయిన ఫలితంగా తెలంగాణలో ఒక్కొక్కరిపై 96 వేల రూపాయల అప్పు భారం పడిందన్నారు. దీంతో సంక్షేమ పథకాల అమలు కష్టంగా మారిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పోషకాహార లోపం తీవ్రంగా ఉందని, విద్య, వైద్యానికి కేటాయింపులు దారుణంగా పడిపోయాయని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హాయంలో ఆర్థిక వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదపడ్డాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం హామీ ఇచ్చారు.

# తెలంగాణ పై చిదంబరం దుష్ప్రచారం

తెలంగాణ అప్పులు, ఆదాయంపై కేంద్రమంత్రి చిదంబరం దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. తెలంగాణపై చిదంబరం చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా హరీష్ రావు స్పందించారు. చిదంబరం తీరు చూస్తుంటే హంతకుడే సంతాపం తెలిపినట్టుగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం.. దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రాదనే ఆందోళనతో యువకులు బలిదానం చేశారని ఆయన పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం గురించి చిదంబరం మాట్లాడటం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రా రాష్ట్రం గురించి ఉద్యమించినపుడు కేంద్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా ? అప్పటి నెహ్రూ ప్రభుత్వం తాత్సారం చేయడం వల్లే కదా పొట్టి శ్రీరాములు చనిపోయింది? చరిత్ర తెలియనిది కేసీఆర్‌కి కాదు ..చిదంబరమే చరిత్ర తెలియకుండా వక్ర భాష్యాలు చెబుతున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. అప్పట్లో మద్రాసు రాష్ట్రం ఉండేదని, తెలంగాణ రాష్ట్రం లేదని చిదంబరం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. హైదరాబాద్ అనేది ఓ రాష్ట్రంగా ఉండేదనే విషయాన్ని చిదంబరం మరిచిపోతున్నారని అన్నారు. తెలంగాణ ఆర్థిక క్రమశిక్షణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల కన్నా ఎంతో బాగుందని గ్రహిస్తే మంచిదని హరీష్ రావు హితవు పలికారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆర్బీఐ నివేదికలు ఏం చెబుతున్నాయో చిదంబరం తెలుసుకుంటే మంచిదని అన్నారు. చిదంబరం ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటే నమ్మేందుకు తెలంగాణ ప్రజలు అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఛాన్స్ కాదు పదకొండు సార్లు అవకాశమిచ్చారని ఆయన గుర్తు చేశారు.



చిదంబరంకు దమ్ముంటే తన సొంత రాష్ట్రం తమిళనాడులో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలని హరీష్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ సాధించింది కేసీఆర్, సాధించిన తెలంగాణను అభివృద్ధి చేసి దేశానికే రోల్ మెడల్‌గా నిలిపింది కేసీఆర్ అని కొనియాడారు. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా, ఎంతమంది వచ్చి దుష్ప్రచారం చేసినా.. యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని తెలిపారు. ఈ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీని దీవించబోతున్నారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# ఆ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్లే







తెలంగాణ వీణ, హైదరాబాద్ : మతపిచ్చిలేపే బీజేపీని చెత్తకుప్పపై పారేయాలని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆ పార్టీకి ఓటువేస్తే మోరీలో పారేసినట్లేనని అన్నారు. ఆ పార్టీ గెలిచేది లేదు.... అధికారంలోకి వచ్చేది లేదన్నారు. కానీ ఆ పార్టీ నాయకులు మాత్రం అప్పుడే బీజేపీ అధికారంలోకి వచ్చేసిందన్న అహంతో మాట్లాతున్నారని ధ్వజమెత్తారు. ఆ పార్టీ నేతల కళ్లు తలకెక్కాయని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా తీసుకరాలేని దద్దమ్మలు ఇక్కడి బీజేపీ నేతలని మండిపడ్డారు. ఓట్ల కోసం ప్రజల్లో మత చిచ్చుపెట్టి...నాలుగు ఓట్లు సాధించాలన్న కుళ్లు, కుతుంత్ర రాజకీయాలు చేయడమే వారికి తెలుసన్నారు. ఇక యాభై యేళ్లకుపైగా తన అసమర్థ పాలనతో దేశాన్ని భ్రష్టుపట్టించిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే....మరోసారి రాష్ట్రంలో రాబంధుల రాజ్యంవస్తుందని హెచ్చరింటారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ కుంభకోణాలు...అంతులేని అవినీతి, అక్రమాలే ఉన్నాయన్నారు. అంతే తప్ప ఆ పార్టీతో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆదిలాబాద్, నిజామాబాద్ రూరల్, బోథ్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకపడ్డారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తెలంగాణకు అన్ని రంగాల్లోనూ అన్యాయం చేసిందని విమర్శించారు. పదేళ్ల మోడీ పాలనలో రాష్ట్రానికి ఒక్క రూపాయి ప్రయోజనం కూడా జరగలేదన్నారు. తెలంగాణ అంటే ఆయనకు నిలువెల్లా విషమేనని కేసీఆర్ మండిపడ్డారు. మోడీ సర్కార్ మొత్తం 150 మెడికల్ కాలేజీలు పెడితే...అందులో ఒక్కటి కూడా తెలంగాణకు ఇవ్వలేదని విమర్శించారు. నవోదయ విద్యాలయాలు జిల్లాకు ఒకటి ఇవ్వాలని చట్టం ఉన్నా ఇవ్వలేదన్నారు. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఆ పార్టీకీ ఓటు వస్తే....అది వేస్ట్ తప్పా మనకు పనికి రాదన్నారు. పనికొచ్చే ప్రభుత్వం కాదన్నారు. వీరి స్వార్థ రాజకీయాల కారణంగా ప్రజల మధ్య మత చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. వీటి ఆటలు అన్ని రాష్ట్రాల్లో సాగినా....తెలంగాణలో మాత్రం సాగలేదన్నారు. ఇక్కడ ఉన్నది కేసీఆర్ సర్కార్ అని అన్నారు. తాను అధికారంలో ఉన్నంత వరకు బీజేపీ రాజకీయాలు ఇక్కడ సాగవన్నారు. తామ ప్రభుత్వం అన్ని వర్గాలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నదన్నారు. అందుకే రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్నదమ్ముళ్ల వలే కలిసి జీవిస్తున్నారన్నారు.

### కాంగ్రెస్ ఇంకా వేస్ట్

కాంగ్రెస్ కూడా మరో పనికిమాలిన పార్టీ అని కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీ హయమంతా దోచుకోవడం...దాచుకోవడమేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు బాధ్యత లేకుండా దళారీలు, పైరవీకారుల రాజ్యం కోసం ధరణిని తీసేస్తామంటున్నారని విమర్శించారు. ఇల్లు గడపదాటకుండా, ఏ ఆఫీసుకు పోకుండా, మీ దగ్గరికే ధరణి ద్వారా డబ్బులు వస్తున్నాయన్నారు.దుర్మార్గులు వచ్చి ధరణి' తీసేస్తే..కైలాసం ఆటల పెద్దపాము మింగినట్లే అయితదని హెచ్చరించారు. ఇప్పటి పీసీసీ అధ్యక్షుడేమో 3 గంటల కరెంటు చాలని, 10 హెచ్.పి. మోటర్ కావాలంటడన్నారు. రైతులు వాడేదే 3 లేదా 5 హెచ్.పి. మోటార్లు అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 లక్షల మోటార్లున్నాయన్నారు. అన్ని 10 హెచ్.పి. మోటార్లు ఎవరు కొనియ్యాలని ప్రశ్నించారు. కేసీఆర్ ఎప్పుడు ప్రజల వైపే కేసీఆర్ ఉంటడు.....24 గంటల కరెంటు ఇస్తడన్నారు. 15 ఏండ్లు కాంగ్రెస్ తిప్పలబెడితే.. 'సచ్చుడో..బతుకుడో'నని..దీక్షబట్టి చావునోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చామన్నారు. తెచ్చిన రాష్ట్రంలో బీదాబిక్కీ, చిన్నాపెద్దా..కుల మతాలకతీతంగా అందర్నీ కలుపుకొని తెలంగాణను ఒక దరికి తెస్తున్నామన్నారు. అలాంటి రాష్ట్రాన్ని ఈ దుర్మార్గులకు అప్పగిస్తే.... మళ్లా నాశనం అవుతుందన్నారు. ధరణిని తీసేసి పాత పట్వారీ వ్యవస్థ ను తీసుకొస్తాం... భూములు కబ్జా పెడ్తం అనేటోళ్లు కావాల్నో.. మీ దగ్గరికే ప్రభుత్వాన్ని తెచ్చిన బీఆర్ఎస్ కావాల్నో ఆలోచన చేయాలన్నారు.కరెంటు కావాలా?కాంగ్రెస్ కావాలా? రైతుబంధు కావాల్నా..రాబంధు కావాల్నా? ఏది కావాల్నో ప్రజలు చర్చబెట్టి నిర్ణయించుకోవాలన్నారు 50 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లో 'లోయర్ పెన్ గంగా' అని ఊరిచ్చింన్రు. ఏనాడు చేయలేదని విమర్శించారు. ఆదిలాబాద్ చరిత్రలో ఒక్కడే ఒక్క జోగు రామన్న తన మాట నిలబెట్టుకొని 'చనాకా-కొరాట బ్యారేజ్' చేయిస్తా ఉన్నడు. పనులు పూర్తి కావొచ్చాయన్నారు. చనాకా-కొరాట కాలువ తో దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. దీనిని పిప్పల కోటి రిజర్వాయర్ కు కూడా లింక్ ఇచ్చుకుంటే బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతుందన్నారు.

### అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ కే ఓటెయ్యాలి

దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామని కేసీఆర్ తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ కు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిచిందన్నారు. ఓ పాలసీ ప్రకారం పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమించి కచ్చితమైన విధానాలతో అన్ని రంగాల్లో విజయం సాధించామన్నారు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చిన అనేక దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, ప్రస్తుతం భారతదేశంలో ఆ పరిణతి రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ లను నమ్మితే నట్టేట మునిగినట్టేనని మండిపడ్డారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, అభ్యర్థి చరిత్ర, ఆ పార్టీ చేసిన అభివృద్ధి అన్నీ చూసి పరిణతితో ఆలోచించి ఓటెయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని రంగాల్లోనూ వృద్ధి

# కేసీఆర్ ను రాష్ట్ర పొలిమేరలు దాక తరమాలి





తెలంగాణవీణ , మెడ్చల్ ; పేదలు బతుకులను ఆగమాగం చేసిన సీఎం కేసీఆర్ ను పొలిమేరలు దాటే వరకు తరమాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. . ఎన్నికల ప్రచారంలో బాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ కార్నార్ మీటింగ్ లో రేవంత్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పించారు. బడుగు బలహీనవర్గాల నాయకుడు వజ్రేష్ యాదవ్ గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా మంత్రి మల్లారెడ్డి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరొపించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు తరలింపుకు కోర్డు ఆదేశాలిచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మేడ్చల్ లో మంత్రి మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి వారికి నీడ లేకుండా చేసీ, చెరువులను, చెరువు పక్కనే ఉన్న భూముల్ని కబ్జా చేశాడన్నారు. మేడ్చల్ జిల్లాలో టీకెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికే కేసీఆర్ టికేటిచ్చి ప్రొత్సహించాడని ఎద్దేవా చేశారు. మేడ్చల్ కు తెస్తామన్ని ఐటీ పార్కు లేక్కడనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారేంటీలను అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ మేడ్చల్లో మల్లారెడ్డి వేలకోట్ల రూపాయలు దండుకున్నరని ఆరోపంచారు . జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ రోడ్ షో నిర్వహించారు. . రైతుబంధు రైతు బీమా అంటూ రైతులను మోసం చేస్తున్నారన్నారు . వచ్చే నెలలో ఇందిరమ్మ రాజ్యం , ఆరు స్కీములను పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి మహిళకు రూ. 2500 తమ ఖాతాలో నగదు జమ చేస్తామని తెలిపారు. భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. దోపిడీకి పాల్పడుతున్న మల్లారెడ్డిని ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ సైన్యం అధికారంలోకి కాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు, కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కార్పొరేటర్ నిహారిక, జిల్లా మహిళ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఐ నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

**విద్యా సంవత్సరం మొదలై నాలుగు మాసాలైనా నిర్లక్ష్యమా**

**సిఎం జగన్‌కు లేఖ రాసిన టిడిపి నేత లోకేశ్**



తెలంగాణ వీణ, అమరావతి : విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై నారా లోకేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేఖ రాశారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1,650 కోట్లు పెండిరగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదని అన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయని అన్నారు.పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020`21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022`23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది. నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండిరగ్‌లో ఉంది. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, మీరు వచ్చాక నిలిపేశారు. విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60 శాతం ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమేనని అన్నారు. కొత్తగా విద్యాదీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి..జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరుతున్నానని నారా లోకేశ్ లేఖలో రాశారు.

## మెట్టప్రాంత రైతులకు తీవ్ర నష్టం

**ప్రభుత్వ తీరుపై చెలంచలబాబు ఆగ్రహం**

తెలంగాణ వీణ, విజయవాడ : మెట్ట ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జరిగిన ఐఎబి సమావేశంలో డెల్టా,నాన్ డెల్టా పేరుతో డెల్టా ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వాలనుకోవడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డెల్టా ప్రాంతంలో వ్యవసాయ బోర్‌లో ఉన్న సోమశిల జలాలను 30 టీఎంసీలు ఉన్న డెల్టా ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం విడ్డూరంగా ఉందని, మెట్ట ప్రాంత రైతులను తీవ్రంగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావలి కాలువ ఆయకట్టు రైతులకు జలదంకి మండలంలోని కొండప నాయుడు ఉత్తర కాలువకు నీరు వదలకపోవడంతో దాదాపు మెట్ట ప్రాంతంలో 30వేల ఎకరాల రైతులు నిరాశకు గురయ్యారని ఆవేదన చెందారు. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి మెట్ట ప్రాంత రైతులకు ఆదుకోని కావలి కాలువకు సోమశిల జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గతంలో సోమశిలలో 20 టీఎంసీలు నీరు ఉన్నప్పుడే మెట్ట ప్రాంత రైతులకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## కనీస సౌకర్యాలు కల్పించని ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి**



తెలంగాణ వీణ, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మేట్ మండలంలోని ఇనాంగూడ, నాగంపల్లి, పోల్కంపల్లి, మన్నెగూడ, నెర్రపల్లి దండు మైలారం రాయపోల్ వివిధ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు మన ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రుణం తీర్చుకోవాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిందని కనీస సౌకర్యాలు కల్పించని ప్రభుత్వంని గద్దె దించాలని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా స్వచ్ఛందగా ప్రజలు కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అవినీతిపరుడు ఎమ్మెల్యే గా ఉన్నాడని%ౌా%ప్రజల భూములు లాకున్నడని ఆరోపించారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదన్నారు. గతంలో తాను ఉన్నపుడే నియోజకవర్గం అభివృద్ధి చెందింది అని అన్నారు.ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ ను ఓటమి పాలు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# స్కిల్ కేసులో వాదనలు పూర్తి

**చంద్రబాబు రెగ్యులర్ బెయిల్‌పై విచారణ**

**తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు**



తెలంగాణ వీణ, విజయవాడ : స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు కేసు విషయంలో చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. చంద్రబాబు తరపున సిద్దార్థ లూథ్రా, సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వనిపించారు. వాదనల తర్వాత తీర్పును రిజర్వు చేస్తున్నట్లుగా హైకోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. అసలు తనపై నమోదు చేసిన కేసులన్నీ చట్ట వ్యతిరేక మని.. ఏసీబీ యాక్ట్ లోని చట్టం సెక్షన్ 17ఏ ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉన్నా తీసుకోలేదని.. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పైనా విచారణ పూర్తయింది. తీర్పు రిజర్వ్ లో ఉంది. పలుమార్లు వాయిదా పడిన తర్వతా దీపావళి సెలవుల తర్వాత తీర్పును ప్రకటిస్తామని ధర్మానసం ప్రకటించింది. ఆ తీర్పు చంద్రబాబు కేసుల విషయంలో అత్యంత కీలకం కానుంది. ఇప్పటికే చంద్రబాబు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ పై ఉన్నారు. చంద్రబాబు నాయుడును స్కిల్ స్కాం కేసులో అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఎన్నికలకు ముందు కావాలనే చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారని తెలిపారు. పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ప్రభుత్వ పెద్దలకు కాదన్నారు. అడ్వకేట్ ఎథిక్స్ విరుద్ధంగా డిల్లీలో ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఢల్లీలో ప్రెస్ మీట్ పెట్టి అసత్యాలు ప్రచారం చేశారన్నారు. చంద్రబాబు గుండె, చర్మ సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారని అన్నారు. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడును ఇరికించేందుకే ఫోరెన్సిక్ రిపోర్ట్ తయారు చేశారని ఆరోపించారు. ఇప్పటికే చంద్రబాబు కంటికి శస్త్రచికిత్స జరిగిందని..ఇందుకోసం మరింత వైద్యం చేయించుకోవాల్సి ఉందని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు తెలియజేశారు. మరోవైపు చంద్రబాబు నాయుడు గుండె సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని...దానికి మరింత వైద్యం చేయించుకోవాల్సి ఉందని అందువల్లే రెగ్యులర్ బెయిల్ కోరుతున్నట్లు హైకోర్టులో సిద్ధార్థ లూథ్రా వాదనలు విని పించారు. 2018లో నుంచి విచారణ జరుగుతోందంటున్నారని.. ఇప్పటికే ఏం తేల్చలేకపోయారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వొద్దని.. మెడి కల్ రిపోర్టులు తప్పుడువని ఏఏజీ పొన్న వోలు సుధాకర్ రెడ్డి కోర్టులో వాదిం చారు. స్కిల్ స్కాం కేసులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మూడు 10 రూపాయలు నోట్లు ఉపయోగించి హవా లా ద్వారా కోట్లు చేతులు మార్చారని ఏఏజీ పొన్నవోలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా హైదరాబాద్‌కు తరలించారని, బోస్ అనే వ్యక్తి ఫోన్ మెసేజ్‌ల ద్వారా ఈ విషయం బయట పడిరదని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. బోస్, కన్వేల్కర్ మెసే జ్‌ల ఆధారంగా మొత్తం డబ్బు హైదరాబాద్ చేరినట్లుగా తెలిసిందని కోర్టు దృ ష్టికి తీసుకెళ్లారు. సీమెన్స్ కంపెనీ కుంభ కోణం జరిగిందని..నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించారని తెలిపిందన్నారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. చంద్రబబు మధ్యంతర బెయిల్ పూర్తయ్యే లోపు తీర్పు ప్రకటించకపోతే.. మరోసారి చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

# తప్పులు లేకుండా ముసాయిదా ఓటర్ల జాబితా

**జాబితాల తయారీలో కలెక్టర్లకు సూచనలు**

**రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్**



తెలంగాణ వీణ, విజయవాడ/నంద్యాల : ముసాయిదా ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా రూపొందించాలని, అందుకు ఒక చెక్ లిస్టు పెట్టుకోవాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లకు సూచించారు. గురువారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండిరగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, ఓటర్ల నమోదు, అనామలిస్ ఓటర్ల పెండిరగ్, ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, డిఆర్‌ఒ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జాబితాలో ఒకే రకమైన ఫొటోలు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి మారిపోయినవి, మృతులు, ఒక ఇంటి నెంబర్‌పై 10 కంటే ఎక్కువ ఓట్లు, ఒకే వ్యక్తి పేరున రెండు మూడు అంతకన్నా ఎక్కువ ఓట్లు ఉండడం లాంటి సిమిలర్ ఓట్ల తొలగింపునకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పష్టమైన ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుండి ఇప్పటి వరకు ఫారం`6 దరఖాస్తులు 20,319, ఫారం`7 దరఖాస్తులు 11,528, ఫారం`8 దరఖాస్తులు 8907 పెండిరగ్‌లో వున్నాయని చెప్పారు. వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్టోరల్ అధికారులు, తహశీల్దారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్, 10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండిరగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరిస్తామన్నారు. గత నెల 27వ తేదీ ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 957 ఓటర్లు అదనంగా నమోదు కాగా షిఫ్ట్, డబల్, డెత్ తదితర కారణాలవల్ల 3089 తొలగించగా, నవంబర్ 15 నాటికి జిల్లాలో 13,56,152 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. రాజకీయ పార్టీలతో తరచుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభ్యర్థనలు అభ్యంతరాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. మీడియాలో వచ్చే వార్తలపై కూడా దృష్టి సారించి వాస్తవాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం.దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ దేవస్థానం అధికారపార్టీ నేతల అవినీతికి అడ్డాగా మారింది

**టీడీపీ అధికార ప్రతినిధి**

**ఆనం వెంకటరమణా రెడ్డి**

తెలంగాణ వీణ, అమరావతి : టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి ఆరోపణలపై టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పందించారు. వెంకట రమణారెడ్డి ఆరోపణలపై బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. దేవాదాయశాఖ చట్టం మేరకు టీటీడీ ఈవోగా నియమితులవ్వాలంటే జిల్లా కలెక్టర్ లేదా సమాన హోదాలో పని చేసి వుండాలన్నారు. 1991 బ్యాచ్‌కి చెందిన తాను ప్రిన్సిపల్ సెక్రటరి హోదా కంటే ఎక్కువ హోదాలో వున్న పోస్టులో భాధ్యతలు నిర్వర్తించానని ఆయన చెప్పారు. తన నియామకంపై హైకోర్టులో పిల్ దాఖలు చేస్తే దానిని హైకోర్టు కొట్టివేసిందన్నారు. 2014లో ఢల్లీ కంటోన్మెంట్ డిఫెన్స్ సీఈఓగా వున్నప్పుడు అక్రమ కట్టడాలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నామన్నారు. 2020లో వారు కోర్టులో ప్రైవేట్ కేసు వేస్తే దానికి సంబంధించి సమన్లు గత ఏడాది జారీ చేశారన్నారు. సమన్లు స్క్వాష్ చేయాలని కోర్టులో కేసు వేస్తే దానిపై స్టే విధించారన్నారు. టీటీడీ ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ‘‘నేను టీటీడీలో అవినీతి చేసానని ఆరోపిస్తున్నారు.. నేను టీటీడీకి వచ్చిన గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఫిక్స్‌డ్ డిఫాజిట్ల ద్వారా రూ.4800 కోట్లు.. బంగారం 3885 కేజీల డిఫాజిట్లు, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.1021 కోట్లు నిధులు జమ అయ్యాయి. దాతల సహకారంతో 175 కోట్లతో చిన్నపిల్లల హస్పిటల్స్, 135 కోట్లతో మ్యూజియం అభివృద్ధి, 274 కోట్లు స్విమ్స్‌లో 1200 పడకల హాస్పిటల్‌గా అభివృద్ధి పరుస్తున్నాం.’’ అని అన్నారు.



**ఆనం వెంకటరమణారెడ్డికి**

## టీటీడీ ఈవో ధర్మారెడ్డి సవాల్



తెలంగాణ వీణ, అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం అధికారపార్టీ నేతల అవినీతికి అడ్డాగా మారిందని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ అయ్యాక దేవస్థానం డబ్బుల్ని తన కొడుకు అభినవ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తిరుపతి పరిధిలో ఏ పనికైనా 10శాతం తీసుకుంటున్న భూమన కరుణాకర్ రెడ్డిని ఇప్పటికే 10 శాతం కరుణాకర్ రెడ్డిగా పిలుస్తున్నారన్నారు. టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన స్థలాల చుట్టూ అభినవ రెడ్డి 5.45 ఎకరాలు ఎలా కొనుగోలు చేశాడో కరుణాకర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తిరుమల శ్రీవారి సొమ్ము తిన్న ప్రతీ రూపాయిని తెలుగుదేశం అధికారంలోకి రాగానే కక్కిస్తామన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో సజ్జల ఎలాగో టీటీడీలో ధర్మారెడ్డి వ్యవహారం అలానే ఉందని ఆయన ఆరోపించారు. ధర్మారెడ్డి అవినీతిపై 14 సెక్షన్ల కింద ఢల్లీలో క్రిమినల్ కేసు నమోదైందని అన్నారు. తనపై ఉన్న క్రిమినల్ కేసుని దాచిపెట్టి ధర్మారెడ్డి టీటీడీ ఈవో అయ్యాడని ఆనం వెంకటరమణారెడ్డి చెప్పారు. అదే అవినీతి టీటీడీలో చేయదని నమ్మకం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఐఏఎస్‌లను కాదని, క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తికి టీటీడీలో కీలక పదవి ఎలా ఇస్తారని ప్రశ్నలు గుప్పించారు. టీటీడీని అడ్డం పెట్టుకుని ఢల్లీలో ధర్మారెడ్డి లాబీయింగ్ చేస్తున్నాడని ఆరోపించారు. ఢల్లీలో నమోదైన కేసుపై తీర్పు వచ్చే వరకూ ధర్మారెడ్డిని టీటీడీ బాధ్యతల నుంచి తప్పించాలన్నారు.

## 24 గంటల్లో బంగాళాఖాతంలో “మిథిలి తుఫాన్”..

**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం**



తెలంగాణ వీణ, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరో 24 గంటల్లో తుఫానుగా మారుతుందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. తుఫానుగా మారిన తర్వాత బంగ్లాదేశ్ లో తీరం దాటే అవకాశం ఉందని వెల్లడిరచింది. బలమైన అల్పపీడనం ఉత్తర-ఈశాన్య దిశగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని, ఇది తుఫానుగా మారిన తర్వాత ‘మిథిలీ’గా పేరు పెట్టనున్నట్లు ఐఎండీ తెలిపింది. ఈ పేరున మాల్దీవులు సూచించింది. మిథిలీ తుఫాన్ శనివారం ఉదయం బంగ్లాదేశ్ లోని ఖేపుపరా, మోంగ్లా మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉంది. గురువారం ఉదయం 8.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నానికి తూర్పు-ఆగ్నేయంగా 390 కిలోమీటర్లు, ఒడిశాలోని పారాదీప్‌కి దక్షిణం ఆగ్నేయంగా 320 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ వ్యవస్థ కేంద్రీకృతమై ఉన్నట్లు ఐఎండీ తన ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉత్తర-ఈశాన్య దిశగా కదులుతూ.. 24 గంటల్లో తుఫానుగా బలపడి బంగ్లాదేశ్ తీరాన్ని మోంగ్లా, ఖేపుపరా మధ్య 60-70 కిలోమీటర్ల వేగంతో దాటే అవకాశం ఉందని, తెల్లవారుజామున 80 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. తుఫాను ప్రభావంతో ఒడిశాలోని అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 40 కి.మీ నుంచి 70కి.మీ వేగంతో గాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. పశ్చిమబెంగాల్ లోని కోస్తా జిల్లాల్లో గురు,శుక్ర వారాల్లో, ఉత్తర ఒడిశాలోని కోస్తా జిల్లాల్లో గురువారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, దక్షిణ అస్సాం, తూర్పు మేఘాలయ ప్రాంతాల్లో గురువారం నుంచి శనివారం వరకు తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురసే అవకాశం ఉంది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు శనివారం వరకు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించింది. ప్రస్తుతం ఉన్న నమూనాల ప్రకారం తుఫాన్ బంగ్లాదేశ్ తీరం వైపు కదులుతున్నట్లు ఐఎండీ తెలిపింది.

## కాంగ్రెస్ కు ఓటేస్తే జీవితాలు ఆగం అవుతాయి

**ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దే**

**ఎస్టీల ఆత్మీయ సమావేశంలో మంత్రి హరీశ్ రావు**

తెలంగాణ వీణ, హైదరాబాద్ : కాంగ్రెస్ కు ఓటేస్తే జీవితాలు ఆగం అవుతాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలోని దళిత, గిరిజన వర్గాలను కేవలం ఓట్ల కోసం వినియోగించుకున్నారని విమర్శించారు. అంతే తప్ప వారి జీవితాల్లో వెలుగులు నిప్పేందుకు కాంగ్రెస్ పాలలో ఏ ఒక్క కార్యక్రమం గానీ, సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చిన పాపన పాలే దని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామన్నారు. ప్రధానంగా ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారానికి నోచుకుని పోడు భూములకు పట్టాలిచ్చామన్నారు. అలాగే రాష్ట్రంలోని తండాలను పంచాయతీలుగా మార్చామన్నారు. ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ షేట్కర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఎస్టీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ కు ఓటు వేస్తే కరెంట్ పోయి మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. ఎన్నికల్లో లబ్ది పొందడానికి కాంగ్రెస్ జూటా మాటలు, తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టాక తండాల్లో ఇళ్ల స్థలాలు, ఇళ్ళు ఇప్పిస్తామన్నారు. మన కేసీఆర్, మన బీఆర్ఎస్ను గెలిపించాలని కోరారు. లంబాడీలకు ఒక సీసా, పైసలు ఇస్తే ఓటు వేస్తారని కాంగ్రెస్ వాళ్ళు అవమానించారన్నారు. వాళ్ళు క్షమాపణ చెప్పాలని. అగౌరవ పరిచిన అలాంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రెండు ఏళ్ళు కరోనా వచ్చి ఆర్థిక ఇబ్బంది అయినా సీఎం సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. ఎక్కడో ఉండే ఎమ్మెల్యే కాదు, నిత్యం ఇక్కడ ఉండే మాణిక్ రావును గెలిపిస్తే మీకు సేవ చేస్తారన్నారు.

**బీఆర్ఎస్ లోని ఎరుకలకు ఆత్మగౌరవం**

జహీరాబాద్లో నిర్వహించిన ఎరుకల కులస్థుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీగా ఇస్తే బీజేపీ ఆపిందన్నారు. 10 శాతం రిజర్వేషన్ ఇస్తున్నామని , మీకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పందుల పెంపకంలో ఇబ్బంది పడుతున్నారని ఎరుకల కోసం కొత్త పథకం పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఎరుకల జాతి మేలు కోసం రూ.60 కోట్లతో ఎంపవర్మెంట్ స్కీమ్ను ఏర్పాటు చేశామన్నారు. ఎరుకల జాతి ఆరాధ్యదైవం నాంచారమ్మ జాతరను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. హైదరాబాద్ నిజాంపేటలో ఎకరం విస్తీర్ణంలో రూ.5 కోట్లతో ఎరుకల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించామన్నారు. ఎరుకలందరూ బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నారని ఈ సమావేశంలో ఎమ్మెల్యే కొనేంటి మాణిక్ రావు, ఎంపీ బీబీ పాటిల్ , సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, శంకర్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ఇతర గిరిజన, ఎరుకల నాయకులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న శబరిమల ఆలయం

**కేరళలోని శబరిమల ఆలయం తెరుచుకుంది.**



తెలంగాణ వీణ , శబరిమల : నేటి నుంచి భక్తులను అయ్యప్ప దర్శనానికి అనుమతించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, డిసెంబర్ 27న మండల పూజ నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 15 వరకు మకరజ్యోతి పూజలు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 15న సాయంత్రం మకరజ్యోతి దర్శనమివ్వనుంది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే

**పైసలిచ్చి మహిపాల్ రెడ్డి టికెట్ తెచ్చుకున్నారు**

**ప్రధాని మోడీ ఇచ్చే పైసలతో డబుల్ బెడ్ రూం కట్టారు**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్**

తెలంగాణ వీణ: సంగారెడ్డి, : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం సండే మార్కెట్ లో బీజేపీ బహిరంగ సభకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీగా పటాన్ చెరు మైత్రి గ్రౌండ్ నుంచి బండి సంజయ్ కు స్వాగతం పలికారు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్, పార్టీ శ్రేణులు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. పైసలిచ్చి మహిపాల్ రెడ్డి టికెట్ తెచ్చుకున్నారని, మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రోరైలు విస్తరణకు కృషి చేస్తామన్నారు బండి సంజయ్. ప్రధాని మోడీ ఇచ్చే పైసలతో డబుల్ బెడ్ రూం కట్టారు. ఆసుపత్రులు కట్టారని, నీళ్లు, నిధులు,నియమకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆయనకు మాత్రమే తప్ప ఎవరికీ ఉద్యోగాలు రాలేదన్నారు బండి సంజయ్. అంతేకాకుండా.. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే. రెండు పార్టీలు ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తుంది. కేసీఆర్, కాంగ్రెస్ పార్టీలు కూర్చుని ఆరు గ్యారంటీ పథకాలు సృష్టించారు. సమర్థ పాలన కేవలం బిజెపి తోనే సాధ్యం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అధికారంలోకి వస్తే తెలంగాణ మరో శ్రీలంక అవుతుంది. పోడు భూముల కోసం, నిరుద్యోగుల కోసం కొట్లడితే మాపై కేసులు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరికోసమైనా కొట్లాడి జైలుకు పోయారా? బీసీ ముఖ్యమంత్రి డిక్లరేషన్ చేసి బిజెపి సంచనం సృష్టించింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి గెలవాలి. కేసీఆర్ దారుసలాంకు సలాం చేయడు దారుకే సలాం చేస్తాడు. మైనారిటీలను కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయి. ఓటు బ్యాంకుగానే వారిని చూస్తున్నారు. హిందుత్వాన్ని కాపాడుకోవాలి, హిందు ధర్మం కాపాడుకోకపోతే పెను ప్రమాదం తప్పదు. రాష్ట్రంలో బిఆర్ఎస్ రజాకార్ల పాలన కొనసాగుతోంది.. కేసీఆర్ నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

## విజయ రమణారావు బహిరంగ చర్చకు సిద్ధం

**కావాలిమాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు**

హైదరాబాద్, తెలంగాణ వీణ: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ రమణారావుపై ఈడీ, ఆదాయపన్ను శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విదేశీ అకౌంట్లు, పలు కంపెనీల్లో పెట్టుబడులపై ప్రజలకు జవాబు చెప్పాల్సిందేనన్నారు. ఐదు రోజుల్లో ఢిల్లీకి వెళ్లి హోంశాఖతో పాటు ఈడీకి ఫిర్యాదు చేస్తానని, దేశంలోనే పేరున్న ఆడిటర్ తో విదేశీ ఖాతాలు, పెట్టుబడులపై ఆరా తీస్తామన్నారు. 2018లో 2023లో వేర్వేరు పాన్ కార్డు నెంబర్లు ఎందుకు ఇచ్చారని, సూట్ కేస్ కంపెనీల్లో పెట్టుబడులపై సంబంధిత అధికారులు విచారణ చేసి నిజానిజాలు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు గోనె ప్రకాష్ రావు. విజయ రమణారావు బహిరంగ చర్చకు సిద్ధం కావాలని, విదేశీ ఖాతాలపై ప్రజలకు జవాబు ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఈడీ రాకముందే పోటీ నుండి తప్పుకుంటున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## సికింద్రాబాద్‌లో గులాబీ జెండా ఎగురడం ఖాయం

**రాజకీయాలకతీతంగా అభివృద్ధి....**

**విద్య, వైద్యానికి ప్రాధాన్యత...**

**ప్రచారానికి విశేష స్పందన...**





తెలంగాణవీణ, సికింద్రాబాద్ ; సికింద్రాబాద్ లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించానున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఎన్నికల ప్రచారంలో బాగంగా బౌద్ధనగర్ డివిజన్ లోని పలు కాలనీల్లో పర్యటించారు. కాలనీలు, బస్తీలనే తేడాలు లేకుండా అన్ని ప్రాంతాలను సరిసమనగా అభివృద్ధి చేశామన్నారు. డివిజన్ పరిధిలో ని వివిధ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడకుండా రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేశామనీ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడుపుతున్నామని పద్మరావు గౌడ్ అన్నారు. పదేళ్ల లో తాము చేపట్టని పనులు లేవని, అన్ని మౌలిక వసతుల పై దృష్టి పెట్టమని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్ ను అగ్ర భాగంలో నిలిపినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు రాసురి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. లలితా నగర్, బ్యాంక్ కాలనీ, అంబర్ నగర్, బౌద్ధనగర్, రాఘవేంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది. పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అడుగడుగునా మహిళలు నిరాజనాలు పలుకుతూ, వీర తిలకం దిద్దారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్





తెలంగాణవీణ, కాప్రా ; సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలం అయిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్. బోస్,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి అధ్వర్యంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని నార్త్, సౌత్ కమలా నగర్, ఏఎస్ రావు నగర్ తదితర కాలనీలలో కరపత్రాలను ఓటర్లకు ఇస్తూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9 సంవత్సరాల కాలంలో ప్రజలను అన్ని విధాలుగా నష్టం చేసిందని ధ్వజమెత్తారు. లబ్ధిదారులకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను – బీఆర్ఎస్ పథకాలుగా మార్చివేసి, అర్హులైన వారికి ఇవ్వకుండా మోసం చేసారని వారు ఆరోపించారు. ఒకవేళ సంక్షేమ పథకాలు కేవలం లబ్ధిదారులకే చేరితే, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచార పర్యటనల్లో లబ్ధిదారులు ఎందుకు ఆందోళనలు చేస్తున్నారో జవాబు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా లబ్ధిదారులకు చెందలేదని, కేవలం బీఆర్ఎస్ నేతలకే కేటాయింపులు జరిగాయని సీపీఐ, కాంగ్రెస్ పార్టీలుగా వారు ఆరోపించారు. ఒకవేళ ఈ ఆరోపణలు తప్పు అని బీఆర్ఎస్ నేతలు రుజువు చేయగలరా, బహిరంగ చర్చకు సిద్ధమా అని వారు ప్రశ్నించారు. అందుకే గత 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ చేసిన అవినీతి సొమ్మును ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు తరువాత రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా సుస్థిర పాలన అందిస్తామని వారు స్పష్టంచేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి విజయంలో తోడుగా ఉంటూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రాఘవ రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ నియోజకవర్గ నేతలు ఎల్లేష్,నర్సింహా,మిరియాల సాయిలు, సాయిలు,శకుంతల, సుమశ్రీ, రవళి, మృణాళిని, సంధ్య, లక్ష్మన్, దీప్తి...ఏఐ ఎస్ ఎఫ్ నేతలు మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ కోసమే ఎన్నికల బరిలో నిలిచా

**- రాంచంద్రారావు**

తెలంగాణ వీణ, కాప్రా ; మల్కాజిగిరి ప్రజలకు నిస్వార్థమైన సేవలందించేందుకు ఎన్నికల బరిలో నిలిచానని , తనను అశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీకి ఒక్క అవకాశం కల్పించాలన్నారు. పదవుల కోసం తానేప్పుడూ పాకులాడలేదని ప్రజా సేవకే పనిచేస్తానన్నారు, ఇప్పటి వరకు మల్కాజిగిరిలో టీడీపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు అవకాశమిచ్చారనీ, ఒక్కసారి బీజేపీకి అవకాశమివ్వాలని రామచంద్రారావు కోరారు. కార్యక్రమంలో సినీ నటి జీవిత పాల్గొని పార్టీ అభ్యర్థి రాంచంద్రారావును గెలిపించాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందనీ ఈ ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని రాంచంద్రారావు దీమా వ్యక్తం చేశారు. బీజేపీని గెలిపించాలని గురువారం యాప్రాల్ లోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీవీడిన పలువురు తిరిగి పార్టీలో చేరారు. పార్టీ కలువాలతో రాంచంద్రారావు పార్టీలోకి ఆహ్వానించారు.





## మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**-ఎంపీ సదానంద్**


తెలంగాణ వీణ, కాప్రా ; మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని గోవా రాష్ట్ర అధ్యక్షులు , ఎంపీ సదానంద్ పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం నేరేడ్ మెట్ చౌరస్తాలో మహాబోది పంక్షన్ హాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని పార్టీ అభ్యర్థి ఎన్ . రామచంద్రారావుతో కలిసి ప్రారంభించారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తోన్న , విద్యావంతులు రామచంద్రారావును రానున్న ఎన్నికల్లో బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్ధని సూచించారు.

## పెళ్లి కొడుకుకు షాకు ఇచ్చిన పెళ్లి కూతురు

తెలంగాణ వీణ, వనపర్తి, : కోటి ఆశలతో పెండ్లికి సిద్ధమయ్యాడు ఆ యువకుడు. వేద మంత్రాల సాక్షిగా మరికొద్ది క్షణాల్లో పెళ్లి కూతురి మెడలో తాళి కట్టాల్సిన వరుడుకి పెళ్లి కూతురు సినిమా సీన్లను తలదన్నేలా షాకిచ్చింది. ఈ పెళ్లి నాకు ఇష్టం లేదని తాళి కట్టనివ్వకుండా పెళ్లి పీటల మీద నుంచి లేపోయింది. దీంతో ఒక్కసారిగా వరుడు, అతడి కుటుబ సభ్యులు, వివాహానికి హాజరైన అతిథులు విస్తుపోయారు. ఈ సంఘటన కొత్తకోట మండలంలోని కానాయపల్లిలో చోటు చేసుకుంది. కానాయపల్లి స్టేజి సమీపంలో శ్రీదత్త కోటిలింగేశ్వర ఆలయంలో గీతాంజలి(20) అనే యువతికి కొత్తకోట పట్టణానికి చెందిన ప్రవీణ్ కుమార్ యాదవ్(23)తో వివాహం నిశ్చమైంది. గురువారం ఉదయం వీరి పెళ్లి ఆలయ ప్రాంగణంలో జరగాల్సి ఉండగా తాళికట్టే ఒక నిమిషం ముందు పెళ్లి కొడుకు ఇష్టం లేదని, తాళిని పక్కకు నెట్టివేసి పెళ్లి పీటల మీద నుంచి గీతాంజలి వెళ్లిపోయింది. అంతకు ముందు పెళ్లి కూతురు బట్టలు మార్చుకునే సమయంలో పెళ్లి కూతురు తల్లి ఎంత చెప్పినా వినకుండా బలవంతంగా పెళ్లి పీటల మీదికి తీసుకువచ్చింది. ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని, పెళ్లి కొడుకుకు నత్తి ఉందని చెప్పి తాళి కట్టనివ్వకుండా గీతాంజలి పెళ్లి పందిరి నుంచి వెళ్లిపోయింది. చేసేదిమే లేక ఇరు కుటుంబాలు వివాహాన్ని రద్దు చేసుకున్నాయి.

## డబ్బు కట్టలతో దొరికిన చెన్నూరు అభ్యర్థి గడ్డం వివేక్‌కు కంపెనీ ఉద్యోగులు





హైదరాబాద్, తెలంగాణ వీణ, జనరల్ : పోలింగ్ తేదీ సమీపిస్తుండంతో పార్టీలు ప్రచారాన్ని ముమ్మరంచేశాయి. దీనికితోడు ప్రలోభాలకు కూడా తెరలేపాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ బాబు ఫొటోతో ఉన్న గోడగడియారాలు మంథనిలో పట్టుబడగా, హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో అదే పార్టీకి చెందిన చెన్నూరు అభ్యర్థి గడ్డం వివేక్‌కు చెందిన నగదును పోలీసులు పట్టుకున్నారు. గురువారం ఉదయం రామంతాపూర్‌లో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని ఆపారు. వారివద్ద బ్యాగ్‌లో చూడగా రూ.50 లక్షలు బయటపడ్డాయి. వారిని ముదిగంటి ప్రేమ్‌కుమార్, కంజుల రవి కిషోర్‌గా గుర్తించారు. ప్రేమ్ కుమార్ చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ చెందిన దిన పత్రికలో మార్కెటింగ్ విభాగంలో పనిచేస్తుండగా, రవి కిషోర్ విశాఖ ఇండస్ట్రీస్‌లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ అని తేలింది. తమ ఓనర్ వివేక్ ఆదేశాల మేరకు చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నికల ఖర్చుల నిమిత్తం డబ్బును తరలిస్తున్నామని నిందితులు ఒప్పుకున్నారు. ఈ మేరకు వారిపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదుచేశారు. వారి నుంచి నగదుతోపాటు రెండు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్?ను స్వాధీనం చేసుకున్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 2,290 మంది అభ్యర్థులు బరిలో

**ఎన్నికల కమిషన్ అభ్యర్థుల జాబితాను ప్రకటన**

హైదరాబాద్, తెలంగాణ వీణ, జనరల్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 2,290 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నిన్నటితో ఉప సంహరణ గడువు ముగిసిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం ఎన్నికల కమిషన్ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. దాదాపు 608 మంది అభ్యర్థులు బుధవారం నామినేషన్లను ఉప సంహరించుకోగా.. 2,290 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. అత్యధికంగా ఎల్‌బీనగర్‌లో 48 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు పేర్కొంది. అత్యల్పంగా నారాయణపేట, బాన్సువాడ నియోజకవర్గాల్లో ఏడుగురు అభ్యర్థులు పోటీలు ఉన్నట్లు చెప్పింది. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో 44 మంది అభ్యర్థులు, కామారెడ్డిలో 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అలాగే మనుగోడులో 39 మంది, పాలేరులో 37 మంది బరిలో ఉన్నారు. సికింద్రాబాద్‌లోని కంటోన్మెట్ నియోజకవర్గంలో పది మంది పోటీలో ఉన్నారు. అయితే, ఎన్నికల సందర్భంగా 2,898 మంది అభ్యర్థుల నామినేషన్లకు ఈసీ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. నిబంధనల మేరకు 606 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యారు. మరో వైపు ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండడంతో పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు సైతం పలువురు అభ్యర్థులకు మద్దతుగా రోడ్‌షోలు నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

## యూపీలో దొంగల దారుణం

**మహిళపై గ్యాంగ్ రేప్, సిగరెట్లతో కాలుస్తూ అఘాయిత్యం**

తెలంగాణ వీణ, జనరల్ : ఉత్తర్ ప్రదేశ్‌లో దారుణం జరిగింది. మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మంగళవారం రోజు ఓ వ్యాపారి ఇంటిని దోచుకోవడానికి వచ్చిన దొంగలు అతని భార్యను కట్టేసి గ్యాంగ్ రేప్‌కి పాల్పడటమే కాకుండా సిగరెట్లతో దారుణంగా హింసించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్తే.. యూపీలోని బిజ్నోర్‌లో ఘటన చోటు చేసుకుంది. హార్డ్‌వేర్-పేయింట్ వ్యాపారం చేసే ఓ వ్యక్తి తన తల్లి, పిల్లలతో కలిసి మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి బయటకు వెళ్లిన సమయంలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఐదుగురు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి అల్మారాలను పగలగొట్టి బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి, రూ. 1.5 లక్షల విలువైన నగదును దోచుకున్నారు. మహిళను ఓ గదిలో రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఇంటి పైకప్పు నుంచి దొంగలు ఇంట్లోకి ప్రవేశించినట్లు వ్యాపారి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన భార్యను కొట్టడవంతో పాటు ఆమెను బంధించి, స్పృహ తప్పేలా చేశారని, సామూహిక అత్యాచారం చేసి, సిగరెట్లతో కాల్చారని ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మహిళను వైద్య పరీక్షల నిమిత్తం పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మూడు టీంలతో నిందితులను పట్టుకునేందుకు వెతుకుతున్నట్లు ఎస్పీ రామ్ అర్జ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాన్వాయ్ తనిఖీ



నిజామాబాద్,తెలంగాణ వీణ, జనరల్ :ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాన్వాయ్‌ని పోలీసులు గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ నుంచి కోరుట్లకు ప్రయాణిస్తున్న కవిత వాహనాన్ని ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు ఎమ్మెల్సీ కవిత పూర్తిగా సహకరించారు. ఆమె వాహనంతో పాటు తన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. తనిఖీకి సహకరించిన ఎమ్మెల్సీకి పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

# మారని మధ్యప్రదేశ్ ఎన్నికల చిత్రం!





**భోపాల్,** తెలంగాణ వీణ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి రంగం సిద్ధమైంది. బుధవారం సాయంత్రంతో ప్రచారం పర్వం ముగిసింది. 230 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతగా శుక్ర వారం పోలింగ్ జరగనుంది. 230 స్థానాల్లో 2,533 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించు కొంటున్నారు. దాదాపు 5.6 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఇక, గత ఇరవై ఏళ్లుగా బీజేపీ పాలనలో వున్న మ ధ్యప్రదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నిరుద్యోగం, అధిక ధరలు. రాష్ట్ర జనాభా లో మూడిరట ఒక వంతు మంది పేదలు. అంతకుముందు మధ్యప్రదేశ్ భారీ పారిశ్రామిక నగరాలకు ప్ర సిద్ధి చెందింది. ప్రస్తుతం ఐటీతో సహా కొత్త తరహా పరిశ్రమల విషయంలో మధ్యప్రదేశ్ చాలా వెనుకబడి ఉంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమం విషయంలో మధ్యప్రదేశ్ చాలా అధ్వాన స్థితిలో ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు సైతం ధృవీకరిస్తున్నాయి. వ్యవసాయ రంగంలోనూ సంక్షోభం తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని బిజెపి అనుకూల మీడియా కూడా దాచలేకపోతోంది. వీటన్నింటికీ సీఎం శివ రాజ్‌సింగ్ చౌహాన్‌ను బాధ్యులను చేసి... ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రంలో ఎన్నికల ప్రచార సార థిగా కొనసాగించేందుకు బిజెపి మొదట ప్రయత్నించింది. ఎన్నికల ప్రకటనకు ముందు నిర్వహించి న ర్యాలీల్లో చౌహాన్ పేరు ప్రస్తావించకుండా బిజెపి తప్పించుకుంది. ముగ్గురు కేంద్ర మంత్రులు, నలుగురు ఎంపీలు అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులుగా నిలిచారు. కానీ ప్రచారం ఊపందుకునే కొద్దీ ...రాష్ట్రంలోని బిజెపి నాయకులలో సాపేక్షంగా ఎక్కువ ప్రజాదరణ పొందిన చౌహాన్‌ను పక్కన పెట్టడం వల్ల...తమకు నష్టం కలుగుతుందని బిజెపి గ్రహించింది. అప్పుడు చౌహాన్‌ను కూడా తెర పైకి తీసుకురాక తప్పలేదు. ఎప్పటిలాగే, ప్రజా సమస్యలపై ఇప్పటికే ఉన్న అసంతృప్తిని అధిగమిం చడానికి బిజెపి హిందూత్వ ప్రచారంపై ఆధారపడుతున్నది. రామ మందిర నిర్మాణాన్ని, ముస్లిం వ్య తిరేక వైఖరులను విజయాలుగా చూపేందుకు వెనుకాడదు. మధ్యప్రదేశ్‌లో మరోసారి బిజెపి గెలిస్తే అయోధ్య లోని రామ మందిరానికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని హోంమంత్రి అమిత్ షా ఇటీవల జరిగిన ప్రచార సభలో ప్రకటించారు. ఈ ఏడాది మధ్యప్రదేశ్‌లో మూడు దీపావళి వేడుకలు నిర్వహి స్తామని అమిత్ షా రెండు రోజుల క్రితం చెప్పారు. మొదటిది సంప్రదాయ దీపావళి. రెండోది ఎన్ని కల ఫలితాలు వెలువడే డిసెంబర్ 3న, మూడోది జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించినప్పుడని షా చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా రామ మం దిర నిర్మాణం పేరు చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల ప్రచార బృందంలో బిజెపి జాతీయ నాయకత్వం లోని సాధారణ ఆఫీస్ బేరర్లతోపాటు కేంద్ర మంత్రులను ప్రత్యేకంగా నియమించినట్లు ప్రచా రం జరుగుతోంది. కార్మిక శాఖ మంత్రి భూపేంద్ర సింగ్ యాదవ్ మధ్యప్రదేశ్‌లో మకాం వేసి పర్య వేక్షిస్తున్నారు. కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, ఫగ్గన్ సింగ్ కులస్తే, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాష్ విజయ వర్గీయ, లోక్‌సభ సభ్యులు రాకేష్ సింగ్, గణెలిష్ సింగ్, రితీ పాఠక్, ఉదరు ప్రతాప్ సింగ్ బిజెపి అభ్యర్థులుగా ఉన్నారు. సుదీర్ఘ అనిశ్చితి తర్వాత శి వరాజ్ సింగ్ చౌహాన్ తన నియోజకవర్గమైన బుధ్ని నుండి పోటీ చేస్తున్నట్టు వెల్లడైంది. బీజెపి పాల నకు వ్యతిరేకంగా ప్రజా సెంటిమెంట్ బలంతో 2018 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 2020 మార్చి లోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న కమల్‌నాథ్‌పై కాంగ్రెస్ హైక మాండ్ అధిక వాత్సల్యం చూపిస్తోందంటూ జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటు బావుటా ఎగుర వేశారు. ఆయనతోపాటు ఇరవై మందికి పైగా ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. సింధియాకు ఇప్పుడు కేంద్ర మంత్రి పదవి లభించినప్పటికీ మధ్యప్రదేశ్‌లో చెప్పుకోదగ్గ పాత్ర లేదు. సింధియాతో కలిసి బిజెపిలో చేరిన వారిలో చాలా మంది తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. కమల్‌నాథ్, మరో మాజీ సీఎం ది గ్విజయ్ సింగ్‌ల మధ్య పోరు ప్రస్తుతం కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది. వీరిద్దరి మధ్య వైరం ఎంత లోతుగా ఉందో తెలియజేసే వీడియోను బిజెపి వాడుకుంది. బిజెపి ప్రచారాన్ని ప్రారంభించిన తర్వా త కమల్‌నాథ్, దిగ్విజరు సింగ్‌లు ఏక్‌తా సందేశం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి హిందుత్వ ఎజెండాను ఎదుర్కోవడానికి కమలనాథ్ కూడా అదే అస్త్రాన్ని ఉపయోగిస్తున్నారు. రామ విగ్రహా రాధన కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వం బాబ్రీ మసీదు గేట్లను తెరిచినందుకు ఓట్లు అడగాలని కమ ల్‌నాథ్ నిర్ణయించారు. తాను కూడా హనుమంతుడి భక్తుడినేనని ఆయన ప్రచారం చేసుకుంటున్నా రు. భోపాల్‌లోని హుసూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ కార్యకర్తలు కమల్‌నాథ్ నివాసం ముందు హనుమాన్ పూజ కూడా చేశారు. మహిళలకు ప్రతి నెలా బ్యాంకు ఖాతాల్లో రూ.1500 వేస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని, 100 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని...కాంగ్రెస్ పలు వాగ్దానాలు చేస్తోంది. జాతీయ స్థాయిలో కుల గణనను డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ మధ్యప్రదేశ్ విషయంలో మాత్రం మౌనంగా ఉంది. రాష్ట్రంలో ఓబీసీ సమస్యను చేపట్టడం వల్ల కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూరదని నేతలు భావిస్తున్నారు. 'ఇండియా' వేదికలోని ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకోవడానికి కాంగ్రెస్ సిద్ధంగా లేదు. 2018లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకున్నప్పటికీ 40.89 శాతం ఓట్లు మాత్రమే పొందింది. బిజెపి 109 స్థానాల్లో గెలిచి 41.02 శాతం ఓట్లు సాధించింది. అప్పట్లో ఎస్‌పి, బిఎస్‌పి ఎమ్మెల్యేల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. కమల్‌నాథ్ 'చింద్వారా' సిట్టింగ్ స్థానానికి తిరిగి ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. దిగ్విజరు సింగ్ కుమారుడు జైవర్ధన్ సింగ్ 'రఘోగఢ్'లో అభ్యర్థిగా వున్నారు. ఆయన సోదరుడు లక్ష్మణ్ సింగ్ 'చచౌరా' స్థానంలో పోటీకి నిలిచారు. ఇండోర్`వన్ నియోజకవర్గంలో కైలాష్ విజయ వర్గియాపై కాంగ్రెస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సంజరు శుక్లా బరిలోకి దిగారు. సిపిఎం నాలుగు స్థానాల్లో పోటీ చేస్తోంది. రాష్ట్రంలోని మొత్తం 230 నియోజకవర్గాల్లోను ఈ నెల 17వ తేదీన ఒకే దశలో ఎన్ని కలు జరగనున్నాయి. బిజెపి కి కాస్త ఎదురుదెబ్బ తగులుతుందని ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.

# నేతలే గెలుస్తున్నారు..ప్రజలు గెలిచేదెప్పుడు!

తెలంగాన వీణ, హైదరాబాద్, ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వాన్నే ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటారు..' ఇదీ డెమోక్రసీకి అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఇచ్చిన నిర్వచనం. కానీ ఇప్పుడు తెలంగాణ ఎన్నికల ప్రహసనంలో ప్రజాస్వామ్యపు అర్థం పూర్తిగా మారి పోయింది. 'నాయకుల చేత నాయకుల కోసం నాయకులే నిర్ణయించేది?' అన్నట్టుగా దాని నిర్వచనాన్ని మన నేతలు మార్చేశారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలిస్తే ఈ విష యం బోధపడుతుంది. నేనే సీఎం అవుతానంటూ జానా, కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి చెప్పుకో వటం లోనూ, బీసీనే సీఎం చేస్తామంటూ బీజేపీ అనటంలో లోనూ, కేసీఆరే మరోసారి సీఎం అవు తారంటూ బీఆ ర్ఎస్ బృందాలు జపం చేయటంలోనూ ఎవరి ప్రయోజనా లు దాగున్నాయి..?ఇక్కడ ప్రజలు ఒక ప్రశ్న వేసుకోవాలి. నిజానికి ఎన్నికలు, ఓట్లు, చట్టసభలనేవి ఎవరి కోసం..? ఎవరి ప్ర యోజనాలకోసం..? అంటే ఒకరిద్దరు వ్యక్తుల కోసమో లేక ఒకట్రెండు పార్టీల ప్రయో జనాల కోస మో కాదు అనే సమాధానం కచ్చితంగా వచ్చి తీరుతుంది. విశాల ప్రజా ప్రయోజనాల కోసం అవన్నీ ఉన్నదనే విషయాన్ని ఎవరూ కాదనే సాహసం చేయలేరు. కానీ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ లో ఇప్పుడు జరుగుతున్నదేమిటి..? రాష్ట్ర నేతలు చెబుతున్నట్టు ఈ రాష్ట్రం నిజంగానే బంగారు తెలం గాణ అయ్యిందా..? అంటే కాలేదనే సమాధానమే వస్తుంది. ఎందుకంటే ఇక్కడ అనేక సమస్య లు పేరుకు పోయాయి. అనేక తరగతుల ప్రజానీకం తమ డిమాండ్ల సాధనకు రోడ్డెక్కుతూనే ఉన్నా రు. కాకపోతే సంక్షేమ, అభివృద్ధి జపాల ముందు.. ప్రసార, ప్రచార మాధ్యమాల ప్రాధాన్యతల ముం దు అవి బయటకు రాకుండా ఎక్కడో మూలన పడిపోతున్నాయి. గులాబీ పార్టీ పదేండ్ల పాలనలో అ నేక సమస్యలు తిష్ట వేసుక్కూర్చున్నాయి. రైతు బంధు, రైతు బీమా ద్వారా వ్యవసాయాన్ని బాగు చేశామని చెబుతున్న సర్కారు... ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టునే పదే పదే చూపుతోంది. కానీ ఇప్పుడు మేడిగడ్డ బ్యారే జీకి ఏర్పడ్డ పగుళ్ల వల్ల దాంతో పాటు అన్నారం బ్యారేజీని సైతం పూర్తిగా తీసేసి పునర్ నిర్మించాలంటూ కేంద్ర బృందం తేల్చింది. ఇది సర్కారుకు తలకు మించిన భారం కానుంది. మరోవైపు ఆ ప్రాజెక్టు గురించి గొప్పగా ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం.. ఇప్పటివరకూ దాని కింద ఒక్క ఎకరాకూ నీరివ్వలేదు. అసలు సంబంధిత కాల్వలే నిర్మించకపోవటం ఆశ్చర్యం. తెలంగాణ ఏ ర్పడిన నాటి నుంచి నేటి వరకూ ప్రతీయేటా ప్రకృతి విపత్తులు సంభవించి వేల కోట్ల మేర పంటలు నష్టపోతున్నా.. ఆయా పంటలకు పరిహారం అందించిన దాఖలాల్లేవు. ఇక రాష్ట్రంలో కోట్లాది మంది వ్యవసాయ కూలీలు, భవన, ఇతర నిర్మాణ కూలీలకు దినసరి వేతనం రూ.300 నుంచి రూ.500 మించి లేదని లెక్కలు చెబుతున్నాయి. ఇక కాంగ్రెస్ విషయానికొస్తే.. అసలు ఈ దేశంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ ఆర్థిక విధానాల కు తలుపులు తెరిచింది ఆ పార్టీయే. వాటిని ఉధృతంగా అమలు చేస్తున్నది బీజేపీ. ఫలితంగా నెల కొన్న అనేక దుష్పరిమాణాలకు ఇప్పుడు దేశం మూల్యం చెల్లించుకుంటోంది. అందువల్ల నిరుద్యో గం, దరిద్రం, అవి నీతి లాంటి వాటి గురించి మాట్లాడటానికి ఆ రెండు పార్టీలకూ ఎలాంటి హక్కూ లేదు. మరోవైపు అనేక రకాల వాగ్దానాలను కుమ్మరిస్తున్న బీజేపీ, ఇప్పుడు కొత్తగా బీసీని సీఎం చేస్తామంటూ ప్రకటిస్తోంది. ఇప్పు డు తాను అధికారం లో ఉన్న రాష్ట్రాలన్నింటిలో వాటిని అమలు చేయని ఆ పార్టీ.. ఇక్కడ మాత్రం ఆర్భాటపు మాటలు గుప్పి స్తోంది. ఈ క్రమం లో అనేకానేక ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కరించ టానికే చట్ట సభలున్నాయన్న వాస్తవాన్ని మనం మరువరాదు. ఆ చట్ట సభల్లో కాలు మోపి.. ప్రజా సమస్యలపై గళమెత్తటానికే ప్రజా ప్రతినిధులున్నారు. ఎన్నిక లు, ఓట్లనేవి ఉన్నది అలాంటి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవటా నికే. అసలు సిసలైన ఈ నిజాన్ని విస్మరించి.. 'సీఎం కుర్చీచుట్టూ' రాజకీయాలు నెరుపుతున్న పార్టీల వైఖరులను నిలదీయాల్సిన అవసరం ఉంది. ఎవరెవరి ని ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవాలి? తద్వారా ఏ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి? ఆ రకంగా ఎలాంటి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలనేది నిర్ణయించాల్సింది ప్రజలు. వారే ఈ దీనికి చెక్ పెట్టాలి.

## షాంగ్సీ ప్రావిన్స్?లో అగ్నిప్రమాదం

**బొగ్గు గని కంపెనీ ఆఫీస్?లో ఎగిసిపడ్డ మంటలు**
**6 మంది మృతి, మరో 38 మందికి గాయాలు**

తెలంగాణ వీణ, జనరల్ : షాంగ్సీ ప్రావిన్స్?, ఉత్తర చైనా.. షాంగ్సీ ప్రావిన్స్?లోని బొగ్గు గనుల కంపెనీ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంలో 26 మంది మరణించారు. మరో 38 మంది గాయపడ్డారు. గురువారం తెల్లవారుజామున 6.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు అధికారులు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడిరచారు. ఈ భవనం.. ఓ ప్రైవేట్ బొగ్గు గనుల కంపెనీకి చెందినదని చెప్పారు. లియులియాంగ్? నగరంలో ఉన్న ప్రైవేట్ యోంగ్జు బొగ్గు గని కంపెనీకి చెందిన భవనంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడిరచారు. భవనంలోని రెండో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు. ఈ కంపెనీ.. సంవత్సరానికి 120 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. చైనాలోని భవన సముదాయాలు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి. ఇక్కడ భద్రతా ప్రమాణాలు సరిగా అమలు చేయని కారణంగా తరచుగా పరిశ్రమలు, భవన సముదాయాల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది నవంబరులో అన్యాంగ్ నగరంలోని ఓ కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో 38 మంది చనిపోయారు. అంతకుముందు ఏడాది అక్టోబరులో షెన్‌యాంగ్‌లో జరిగిన పేలుడులో ముగ్గురు చనిపోగా.. 30 మంది గాయపడ్డారు. 2015లో టింజిన్‌లోని రసాయనాల గోదాముల్లో జరిగిన వరుస పేలుళ్లలో 175 మంది మృతి చెందారు. చైనాలోని కర్మాగారాల్లో జరిగిన అతిపెద్ద ప్రమాదాల్లో ఇది ఒకటి. కొద్ది రోజుల క్రితం..ఉత్తర ఇరాన్?లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఇరాన్? రాజధాని టెహ్రాన్?కు వాయవ్యంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్?రోడ్? నగరంలోని ఓ ప్రైవేటు మాదకద్రవ్యాల బాధితుల పునరావాస కేంద్రంలో శుక్రవారం మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 32 మంది మృతి చెందగా.. మరో 17 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. క్షతగాత్రులను నగరంలోని వివిధ ఆసుపత్రులకు తరలించామని అధికారులు తెలిపారు.

## పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే

**మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు**
**: మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



తెలంగాణ వీణ, హైదరాబాద్, : పల్లె ప్రగతితో పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించామని, హైదరాబాద్?లో ప్రజలు ఏ నీరు తాగుతున్నారో.. అదే నీరు మనమంతా తాగుతున్నామంటే ఆ ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు బంధు, రైతు భీమా, కళ్యాణాలక్ష్మి , షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ఇస్తున్న సంక్షేమాల ప్రభుత్వానికి మద్దతు తెలపన్నారు. నియోజకవర్గమే తన ఇల్లని, ప్రజలే తన కుటుంబసభ్యులని చెప్పారు. ప్రజాసేవకే తన జీవితం అంకితమని తెలిపారు. కరోన వచ్చినా, వర్షాలు వచ్చి వరదలు వచ్చినా, ఏ కష్టం వచ్చినా ప్రజలతోనే ఉన్నానని చెప్పారు. ఇంతవరకు కనిపించని వాళ్లు.. నేడు ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. ఒక్కసారి ఆలోచించి, పనిచేసే వారిని గుర్తించాలని సూచించారు. రూ.6600 కోట్లతో మహేశ్వరం వరకు మెట్రో రైలు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కందుకూరు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని వెల్లడిరచారు. మీర్‌ఖాన్‌పేటలో మెడికల్ కాలేజీ, 450 పడకల దవాఖాన వస్తుండటంతో మన ముంగిట్లోకి వైద్య సేవలు రానున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో లా కళాశాల ఏర్పాటుచేసుకుని విద్యాభివృద్ధికి బాటలు వేసుకున్నామన్నారు. ఒక ఆడబిడ్డగా పోటీచేస్తున్నానని.. మద్దతివ్వాలని కోరారు. ఇష్టం లేకున్నా పోటీ చేస్తున్న వ్యక్తులను కాకుండా.. ఐదేండ్లు జనంమధ్యలో ఉండే తననే గెలిపించాలన్నారు. ప్రజల్లో చిచ్చుపెట్టి, అభివృద్ధి పట్టని పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అభివృద్ధి సర్కార్?కు అండగా ఉండండి. చేవెళ్లలో చెల్లని రూపాయి, మేడ్చల్?లో చెల్లని రూపాయి మహేశ్వరంలో చెల్లుతుందా? ఆలోచించాలన్నారు.


## జర్మనీ వ్యాప్తంగా భారీగా సోదాలు

**ఇస్లామిక్ సంస్థలు, హిజ్బుల్లా టార్గెట్‌గా సోదాలు**

తెలంగాణ వీణ, జనరల్ ఇటీవల కాలంలో యూరప్ లోని పలు దేశాల్లో ఇస్లామిక్ తీవ్రవాదం చాపకింద నీరులా పెరుగుతోంది. ఇజ్రాయిల్-హమాస్ యుద్ధ నేపథ్యంలో పలు దేశాల్లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యం యూదులకు వ్యతిరేకంగా, పాలస్తీనా, హమాస్‌కి మద్దతుగా భారీ ర్యాలీలను నిర్వహిస్తున్నారు. ఇవి ఆయా దేశాల్లో హింసకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, యూకేల్లో ఇలాంటి ప్రో పాలస్తీనా నిరసనలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉంటే ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా గ్రూపుతో అనుమానిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో జర్మనీ వ్యాప్తంగా గురువారం భారీ సోదాలు జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు రైడ్స్ చేశారు. ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో యూదు వ్యతిరేకతను అరికట్టేందుకు జర్మనీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇజ్రాయిల్‌పై హమాస్ ఉగ్రవాదులు అక్టోబర్ 7న జరిపిన దాడి తర్వాత జర్మనీలో హమాస్ కార్యకలాపాలతో పాటు సంబంధిత సంస్థలపై అక్కడి ప్రభుత్వం నిషేధం విధించింది. దీని తర్వాత 54 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని అధికారులు దాడులు జరిపారు. ఇస్లామిక్ ర్యాడికలైజేషన్ మా దృష్టిలో ఉందని జర్మనీ అంతర్గత మంత్రి నాన్సీ ఫేజర్ అన్నారు. అనేక మంది యూదులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు చేస్తూ, ఇస్లామిక్ ప్రచారాన్ని సహించేది లేదని ఆమె అన్నారు. గురువారం ఆపరేషన్‌లో భాగంగా హాంబర్గ్ ఇస్లామిక్ సెంటర్‌తో పాటు 5 అనుబంధ సమూహాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. హాంబర్గ్, లోయర్ సాక్సోనీ, హెస్సే, బెర్లిన్-వుర్టెంబెర్గ్, నార్త్ రైన్-వెస్ట్ ఫాలియాతో సహా జర్మనీలోని 16 రాష్ట్రాల్లోని ఆరింటిలో పోలీసులు సోదాలు నిర్వహించారు. హాంబర్గ్ ఇస్లామిక్ సెంటర్ ఇప్పటికే ఆ దేశ ఇంటెలిజెన్స్ నిఘాలో ఉంది. ఈ కేంద్రంతో పాటు దాని అనుబంధ సంస్థలు ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నాయనే అనుమానాలు ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ దాడుల్లో








# టైగర్`3 కి మంచి రెస్పాన్స్

**ఖుషీలో సల్మాన్ ఖాన్**

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ టైగర్ ఫ్రాంఛైజీ సినిమాలకు క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇదే జోనర్‌లో వచ్చిన టైగర్ 3 మరోసారి ఈ క్రేజ్‌ను బాక్సాఫీస్‌ను రుచి చూపించింది. మనీశ్ శర్మ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన చిత్రం టైగర్ 3. కత్రినాకైఫ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించిన టైగర్ 3 దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిల్తుస్తోంది. టైగర్ 3 ఇప్పటివరకు గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.271.50 కోట్లు వసూళ్లు రాబట్టింది. వీటిలో ఇండియా నుంచి రూ.180.50 కోట్లకు పైగా.. ఓవర్సీస్ నుంచి 59.50 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. సినిమాకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోన్న నేపథ్యంలో ప్రేక్షకులు, అభిమాన లోకానికి ధన్యవాదాలు తెలియజేశాడు సల్మాన్ ఖాన్. టైగర్ 3కి ప్రేక్షకులు, అభిమానుల నుండి వచ్చిన స్పందన పట్ల చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు టైగర్ 3 చిత్రానికి అద్భుతమైన ఓపెనింగ్స్ అందించారు. టైగర్ ఫ్రాంఛైజీ మూడో భాగం కూడా విజయవంతమైన కథను అందిస్తున్నందుకు నేను చాలా సంతోషంగా ఉన్నానంటూ తన ఎక్జయిట్‌మెంట్ తెలియజేశాడు సల్లూభాయ్. మరి రానున్న రోజుల్లో టైగర్ 3 నిర్మాతలకు ఇంకెన్ని వసూళ్లు తెచ్చి పెడుతుందనేది చూడాలంటున్నారు సినీ జనాలు. ఇప్పటికే టైగర్ 3 విషయమేంటంటే సల్లూభాయ్ కెరీర్‌లో రూ.100 కోట్ల గ్రాస్ సాధించిన 17వ సినిమాగా నిలిచింది. దీంతో ఏ ఇండియన్ స్టార్ హీరో నమోదు చేయని అత్యంత అరుదైన రికార్డును నెలకొల్పి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు సల్లూభాయ్. హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన టైగర్ 3లో అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రల్లో నటించారు. టైగర్ ఫ్రాంఛైజీలో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై తర్వాత వస్తున్న సినిమా కావడం, అంచనాలకు టైగర్3 ఏ మాత్రం తగ్గకపోవడంతో అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఉన్నాయి. టైగర్ 3 ఐమాక్స్ ఫార్మాట్‌లో కూడా విడుదలైంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్యా చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రానికి ప్రీతమ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

# మొన్న రష్మిక..నేడు కాజల్

## కాజోల్ డీఫేక్ వీడియోతో ఆకతాయల అల్లరి



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా పై ఓ మార్ఫింగ్ వీడియోను క్రియేట్ చేసి ఆకతాయిలు ఇబ్బందిపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన మరువకముందే మరో స్టార్ నటిని ఆకతాయిలు టార్గెట్ చేశారు. బాలీవుడ్ నటి కాజోల్ పై ఓ డీప్ ఫేక్ వీడియో క్రియేట్ అయ్యింది. కాజోల్ ఫేస్‌ను వాడుకుని ఫేక్ వీడియో సృష్టించారు ఆకతాయిలు. ఇందులో కాజోల్ మార్ఫింగ్ ముఖంతో ఉన్న ఆమె దుస్తులు మార్చుకున్నట్లు ఉంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కాగా దీనిపై నెటిజన్లు, కాజోల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఫేక్ వీడియో అని.. దీనిని నమ్మొద్దంటూ పోస్టులు పెడుతున్నారు. రష్మిక మందన్నా సంబంధించిన ఓ డీప్‌ఫేక్ వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే. జారా పటేల్‌అనే ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌కి సంబంధించిన వీడియోకి రష్మిక ముఖాన్ని మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. ఇక దీనిపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు పలువురు స్టార్స్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ మొదలుకుని, విజయ్ దేవరకొండ,నాగ చైతన్య, సాయి ధరమ్ తేజ్, మృణాల్ ఠాకూర్ ఇలా టాలీవుడ్ ప్రముఖులు అందరూ కూడా రష్మికకు మద్దతుగా నిలిచారు. దీనిపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# మై నేమ్ ఈజ్ జ్యోతిగా హన్సిక

'దేశముదురు' సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అతి తక్కువ సమయంలోనే అగ్రకథానాయికగా గుర్తింపు సొంతం చేసుకుంది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మై నేమ్ ఈజ్ శృతి' శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా.. హీరోయిన్ హన్సిక ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు చెప్పకొచ్చారు. మేకిన్ మాఫియా ముప్పును స్పృశించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నేపథ్యంలో సినిమా చేయడం ఇదే తొలిసారి. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్‌లో పడుతుంది. శృతి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తోంది. ఆమె పాత్ర ఒక పోరాట యోధురాలులాగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం ఎక్కువ. దేనికీ వెనకడుగు వేయదు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటుకుంటూ వెళ్తుంది. అలాంటి శృతికి ఓ భయంకరమైన, అధిగమించలేదని సమస్య ఎదురవుతుంది? దాని నుండి శృతి ఎలా బయటపడిరది అనేదే ఈ చిత్ర కాన్సెప్ట్. వ్యక్తిగతంగా నాకు ఇలాంటి చిత్రాలంటే ఇష్టం. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమా చేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడిగాను. తను కూడా ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్లు చదివానని చెప్పింది. ఈ మాఫియా ద్వారా సామాన్యుడి జీవితంలో చీకటి వ్యాపిస్తుంది. ఈ సినిమా కోసం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘటనలను ఫేస్ చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ.. సినిమా చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఊహించని ట్విస్ట్‌లతో.. చూస్తున్న ప్రతి ఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్‌లో భాగమైనందుకు చాలా హ్యాపీగా అనిపించింది. ఫైనల్ అవుట్‌పుట్‌తో చూసి చాలా హ్యాపీ. సాంకేతికంగానూ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా ఉంటుంది. ఈ ఫ్యామిలీ, ఫ్రెండ్లీ థ్రిల్లర్ ప్రతి కుటుంబాన్ని కదిలిస్తుంది. కొన్ని ప్రశ్నలను లేవనెత్తుతుంది. నేను ఇండస్ట్రీ కి వచ్చి 20 ఏళ్ళు అవుతుంది. ఇప్పటికి 50 చిత్రాల్లో నటించగా, ఇంకా భిన్నమైన పత్రాలు చేయాలనుంది. ప్రతి పాత్రను డ్రీం రోల్ గానే భావిస్తా. ప్రస్తుతం తమిళ చిత్రాలతో చాలా బిజీగా ఉన్నాను.. అందుకే నా తెలుగు ఫిల్మోగ్రఫీలో కొంత గ్యాప్ వచ్చింది. నా కెరీర్ విషయంలో ఎప్పుడూ బాధపడలేదు. అవకాశాలు ఉన్నా, లేకున్నా.. నేనిప్పుడూ ఇలానే ఉన్నాను. నటన పరంగా మాత్రం నేనింకా సంతృప్తి చెందలేదనే చెబుతాను.. ఇంకా ఎన్నో గొప్ప పాత్రలు చేయాలని ఉంది. నా కెరీర్ ప్రారంభంలో అల్లు అర్జున్, ప్రభాస్‌తో కలిసి పనిచేసినందుకు నేను గర్వపడుతున్నానని పేర్కొంది

# హరోంహరలో దేవి పాత్ర విడుదల

పవర్ ఆఫ్ సుబ్రమణ్యం నవంబర్ 22న విడుదల కానుంది. అంతకంటే ముందు సుధీర్ బాబు పాన్ ఇండియా చిత్రం 'హరోం హర' మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తున్నారు. 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్‌ఎస్‌సి పతాకంపై సుమంత్ జి నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న మాళవిక శర్మ ను దేవి గా పరిచయం చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మాళవిక చీరలో అందంగా, సాంప్రదాయకంగా ఆకట్టుకుంటోంది. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్య స్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తుండగా, ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథ్యంలో సాగే 'హరోం హర' కథలో సుధీర్ బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. అరవింద్ విశ్వనాథన్ సినిమా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. ది రివోల్ట్.. అనేది 'హరోం హర' ట్యాగ్ లైన్. ఇది సుధీర్ బాబు కెరీర్‌లో హై బడ్జెట్ మూవీగా రూపొందుతోంది. ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# సంక్రాంతి బరిలో పలు సినిమాలు

**గుంటూరు కారం సహా పలు సినిమాల విడుదల**

ప్రతి సంక్రాంతి పండుగ సినీ పరిశ్రమలో చాలా ముఖ్యమైనది. ఆ రోజునే చాలామంది నిర్మాతలు తమ సినిమాలను థియేటర్లలో విడుదల చేసి తమ తమ అదృష్టాలను పరీక్షించుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో 2024 సంక్రాంతికి కూడా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా డజన్ సినిమాల వరకు విడుదలకు సిద్ధమయ్యాయి. మళ్లీ ఇందులోనూ అందరూ పెద్ద స్టార్లు, బడా సంస్థల నుంచి భారీ బడ్జెట్‌తో వస్తున్నవే కావడం విశేషం. ముఖ్యంగా మహేశ్‌బాబు గుంటూరుకారం, రజనీకాంత్ లాల్ సలామ్, నాగార్జున నా సామిరంగా, వెంకటేశ్ సైంధవ్, విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్, రవితేజ ఈగల్, ప్రశాంత్ వర్మ హనుమాన్, సుందర్ సీ అరణ్మై4 ,శివ కార్తికేయన్ అయలాన్ ధనుష్ కెప్టెన్ మిల్లర్, విజయ్ సేతుపతి హ్యాపీ క్రిస్మస్ వంటి సినిమాలు ఈ సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించి ప్రమోషన్స్ కూడా ప్రారంభించారు. అయితే ఎన్నడూ లేని విధంగా 10,12 సినిమాలు పొంగల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుండడంతో మేకర్స్, సినీ అభిమానుల్లో కాస్త కలవరం మొదలైంది. ఇన్ని సినిమాలు విడుదలైతే వాటికి థియేటర్లు దొరకడం, కలెక్షన్లు కావడం చాలా కష్టం అయ్యే పరిస్థితులు ఉండడంతో ఈ రేసులో నుంచి ఎవరైనా తప్పుకుంటారా లేదా అనే చర్చలు మొదలయ్యాయి. ఇందులో ఈగల్, హనుమాన్ సినిమాలు వాయిదా వేసుకుంటున్నారారని సోషల్ మీడియాలో వార్తలు వచ్చినా సదరు నిర్మాతలు ఖండిరచి మేము వెనకడుగు వేసేదే లేదని సినిమాను తప్పకుండా విడుదల చేస్తామంటూ ప్రకటించారు. నా సామిరంగా విషయం తెలియాల్సి ఉంది.ఈక్రమంలో తాజాగా దిల్ రాజు నిర్మాతగా పరశురాం దర్శకత్వంలో విజయ్ దేవరకొండ,, మృణాల్ జంటగా రూపొందుతున్న ఫ్యామిలీ స్టార్ సినిమా విడుదలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో ఇంకా చిత్రీకరించాల్సిన సన్నివేశాలు ఉండడం, అమెరికా వీసా సమస్యలు ఎదురవడంతో ఈ చిత్రాన్ని ఫ్రిభ్రవరి18న రిలీజ్ చేయాలని చూస్తూన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే లైగర్ దారుణమైన ఫ్లాప్‌తో నిరాశలో ఉన్న అభిమానులకు ఇప్పుడు సినిమా వాయిదా పడడం మింగుడు పడడం లేదు.



## సౌరవ్ గంగూలీ 20 ఏళ్ల రికార్డును
# బ్రేక్ చేసిన రోహిత్

తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా సౌరవ్ గంగూలీ 20 ఏళ్ల రికార్డును రోహిత్ శర్మ బద్దలు కొట్టాడు. వన్డే ప్రపంచకప్ 2023లో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ ఇండియా వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచింది. సీడబ్ల్యూసీ 2023లో భారత జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోలేదు. ఇక నవంబర్ 19న జరిగే ఫైనల్లో గెలిచి, 12 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని దక్కించుకోవాలని చూస్తోంది. వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా 70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడిరచింది. దీంతో నాలుగోసారి ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరింది. అలాగే, ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా రోహిత్ శర్మ సౌరవ్ గంగూలీ 20 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. వన్డే ప్రపంచకప్ 2023లో రోహిత్ శర్మ సారథ్యంలో టీమ్ ఇండియా 10 మ్యాచ్‌లు గెలిచింది. భారత జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోలేదు. 20 ఏళ్ల క్రితం సౌరవ్ గంగూలీ నేతృత్వంలో 2003 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా 9 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇప్పుడు గంగూలీ రికార్డును రోహిత్ బద్దలు కొట్టాడు. వన్డే ప్రపంచకప్‌లో ఒకే ఎడిషన్‌లో అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన తొలి జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు 2003, 2007 ప్రపంచకప్‌లలో రెండు సార్లు వరుసగా 11 మ్యాచ్‌లు గెలిచింది. రెండో స్థానంలో ఉన్న భారత జట్టు ఈ ఎడిషన్‌లో 10 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 2003 ప్రపంచకప్‌లో వరుసగా 9 మ్యాచ్‌లు గెలిచింది. ఈ రెండు జట్ల తర్వా శ్రీలంక 2007 ప్రపంచకప్‌లో వరుసగా 8 మ్యాచ్‌లు గెలుపొందగా, 2015 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కూడా వరుసగా 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది.



## ఆ విషయంలో రోహిత్ శర్మ
# ఛీటింగ్ చేశాడు

భారత జట్టుపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ సికందర్ భక్త్ కీలక ఆరోపణలు చేశాడు. టాస్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ మోసపూరితంగా వ్యవహరించాడని ఆరోపించాడు. సికందర్ బఖ్త్ ప్రకారం.. రోహిత్ శర్మ నాణేన్ని విసిరినప్పుడు, అతను ఉద్దేశపూర్వకంగా దానిని ప్రత్యర్థి జట్టు కెప్టెన్ చూడలేనంత దూరం విసిరాడు' అంటూ ఆరోపణలు గుప్పించాడు.2023 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఓడిరచి టీమ్ ఇండియా ఫైనల్‌కు చేరుకుంది. భారత్ తరపున విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ సెంచరీలు చేయగా, మహమ్మద్ షమీ అద్భుతంగా బౌలింగ్ చేసి 7 వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్న టీమ్ ఇండియా 397 పరుగులు చేయడంతో న్యూజిలాండ్ జట్టు ఈ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. ఆరోపణలు.. పాకిస్తాన్ జియో న్యూస్‌లో జరిగిన సంభాషణలో, సికందర్ భక్త్ రోహిత్ శర్మపై ఈ అసంబద్ధ ఆరోపణలు చేశాడు. ఆయన మాట్లాడుతూ.. 'మీరు జాగ్రత్తగా గమనిస్తే, రోహిత్ శర్మ నాణెం విసిరినప్పుడల్లా, అతను దానిని ప్రత్యర్థి జట్టు కెప్టెన్‌కు దూరంగా విసిరేస్తాడు. టాస్‌లో ఏం వస్తుందో ఎదురుగా ఉన్న కెప్టెన్ చూడలేకపోతున్నాడు. దీన్ని రోహిత్ శర్మ సద్వినియోగం చేసుకున్నాడు' అంటూ చెప్పుకొచ్చాడు. ఈసారి పాకిస్థాన్ భారత్‌పై అనేక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. టోర్నీ మధ్యలో పాక్ మాజీ క్రికెటర్లలో ఒకరైన హసన్ రజా కూడా పిచ్, బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు చేశాడు. భారత బౌలర్లకు వేరే బంతిని ఇస్తున్నారని, ఆ బంతి నుంచి భారత బౌలర్లు స్వింగ్, సీమ్ పొందారంటూ చెప్పుకోవచ్చు. ఇది కాకుండా, బ్యాటింగ్ చేసే సమయంలోనూ పిచ్ కూడా భిన్నంగా ఉంటుందంటూ కీలక ఆరోపణలు చేశాడు. అయితే, వీటిని పాకిస్తాన్ మాజీలు కొంతమంది తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వారు దేశం పేరు వాడకూడదంటూ చెప్పుకొచ్చాడు. ఇలాంటి చెత్త ఆరోపణలు వ్యక్తిగతంగా చేసుకోవాలని సూచించారు.

## మలుపు తిప్పిన
# మహమ్మద్ షమీ



వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా అడుగుపెట్టింది. సెమీస్‌లో న్యూజిల్యాండ్‌పై భారత్ ఘన విజయం సాధించగా..మ్యాచ్ లో సెంచరీలతో దుమ్మురేపారు విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్. రికార్డులు బద్దలయ్యేలా వీరబాదుడు బాదారు. 7 వికెట్లు తీసి విజయానికి బాటలు వేశాడు బౌలర్ మహ్మద్ షమీ. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 397 పరుగులు చేసింది.. టార్గెట్ చేజింగ్‌లో చతికిలపడ్డ న్యూజిలాండ్ 327కి ఆలౌట్ అయింది. 2011 తర్వాత వరల్డ్‌కప్ ఫైనల్‌కి చేరిన భారత్. చరిత్రలో భారత్ ఇప్పటివరకు మూడు సార్లు ఫైనల్ ఆడిరది. ఇప్పుడు నాలుగోసారి తుదిపోరుకు సిద్ధమైంది. అయితే గత మూడు పర్యాయాల్లో రెండుసార్లు టైటిల్ నెగ్గింది భారత్. 1983లో కపిల్‌దేవ్ సారథ్యంలో జగజ్జేతగా నిలిస్తే.. 2011లో ధోనీ హయాంలో కప్ నెగ్గింది భారత్. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కప్ నెగ్గాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఈ వరల్డ్‌కప్‌లో టాప్ స్కోరర్‌గా విరాట్ కోహ్లీ 711 పరుగులతో నిలిస్తే.. టాప్ వికెట్ టేకర్‌గా మహ్మద్ షమీ 23 వికెట్లతో నిలిచాడు. వరల్డ్‌కప్ చరిత్రలోనే భారత ఆటగాళ్లు ఇన్ని పరుగులు చేయడం.. వికెట్లు తీయడం ఇదే తొలిసారి.






# శ్రేయాస్?ని ఇమిటేట్ చేసిన రోహిత్

వరల్డ్ కప్ 2023లో టీమిండియా ఓటమెరుగని జట్టుగా జైత్రయాత్ర కొనసాగిస్తుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో వరుసగా పదికి పది మ్యాచులు గెలిచి టీమిండియా రికార్డులు సృష్టించింది. జట్టులో ప్రతి ఒక్కరు విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. ఇక నిన్న జరిగిన తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. ఫైనల్స్ లోకి అడుగుపెట్టింది. ఇక వరల్డ్ కప్ ను ముద్దాడేందుకు కేవలం అడుగు దూరంలో ఉంది. ఇదిలా ఉంటే.. కివీస్ తో జరిగిన నాకౌట్ మ్యాచ్ లో క్రెడిట్ అయ్యర్ కి కూడా ఇవ్వాలి. నిజానికి భారత్ విజయం వెనుక కీలకపాత్ర పోషించి అయ్యర్ అనే చెప్పాలి. న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో విరాట్ కోహ్లీ(117), శ్రేయాస్ అయ్యర్(105) శతకాలతో అదరగొట్టారు. అటు బౌలింగ్ లో షమీ 7 వికెట్లు పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్ లో కోహ్లీ, షమీ టీమిండియా విజయంలో కీలకపాత్ర పోషించారు అందరూ అంటున్నారు. కానీ.. వీళ్ల కంటే కూడా శ్రేయాస్ అయ్యర్ ఒకింత ఎక్కువ కంట్రిబ్యూట్ చేశాడు. అయ్యర్ నిన్నటి మ్యాచ్ లో ఎంతో వేగంగా ఆడాడు. కేవలం 70 బంతుల్లోనే 8 సిక్సర్లు, 4 ఫోర్ల సాయంతో 105 పరుగులు చేశాడు. నాకౌట్ మ్యాచ్ లో న్యూజిలాండ్ ని చూస్తే ఒకానొక సమయంలో టీమిండియా అభిమానులు టెన్షన్ కు గురయ్యారు. మ్యాచ్ చేజారిపోతుందనే అభిప్రాయం ఏర్పడిరది. కానీ, షమీ అటాకింగ్ బౌలింగ్ తో ఆ ప్రమాదం తప్పింది. అయితే ఇక్కడ శ్రేయాస్ అయ్యర్ చేసిన గొప్ప పని ఏంటంటే.. అత్యంత వేగంగా పరుగులు చేయడం. కోహ్లీతో కలిసి స్కోర్ బోర్డుని పరుగులు పెట్టించడం. అతను అలా చేయబట్టే టీమిండియాకి మంచి స్కోర్ దక్కింది. అయ్యర్ గనుక స్లోగా ఆడుంటే భారత్ ఇంత మంచి స్కోర్ చేయగలిగేది కాదేమో? ఒకవేళ అయ్యర్ చాలా తక్కువ స్కోర్ కే పెవిలియన్ చేరుంటే మ్యాచ్ ఫలితం రివర్స్ అయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఇక.. టీమిండియా కెప్టెన్ ను కూడా మెచ్చుకోవాలి. అయ్యర్ కు రోహిత్ సపోర్ట్ ఇవ్వడం వల్లే అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఎంతమంది అయ్యర్ టాలెంట్ ని శంకించినా కూడా రోహిత్ మాత్రం అతడికి మద్దతు తెలిపాడు. అలా రోహిత్ చూపించిన నమ్మకమే ఇలా నాకౌట్ మ్యాచ్ లో టీమిండియా విజయానికి బాటలు వేసింది. ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్ లో ఇంకో ఫన్నీ విషయం కూడా జరిగింది. సెంచరీ చేసిన తర్వాత శ్రేయస్ అయ్యర్ ఎలా అయితే సెలబ్రేట్ చేసుకున్నాడో అచ్చం అలాగే రోహిత్ శర్మ ఇమిటేట్ చేశాడు. అయ్యర్ ని ఇమిటేట్ చేస్తూ రోహిత్ నడిచిన వీడియో క్లిప్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## రెండు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను
# గెలుచుకున్న రోహిత్ శర్మ

ఐసీసీ ప్రపంచ కప్ 2023.. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో అక్టోబర్ 5న ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నమెంట్ ప్రారంభమైనప్పటి నుండి చాలా మంది ఆటగాళ్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను పొందారు. రోహిత్ శర్మ ఇప్పటివరకు రెండు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. వన్డే ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఈ టోర్నీలో టీమిండియా మొదటి మ్యాచ్ ఆస్ట్రేలియాతో జరిగింది. ఈ మ్యాచ్ లో కేఎల్ రాహుల్ 97 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు. దీంతో రాహుల్ ను ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వరించింది. ఈ టోర్నీలో టీమిండియా రెండో మ్యాచ్ ఆఫ్ఘనిస్తాతో తలపడిరది. ఈ మ్యాచ్ లో ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీ చేశాడు. 131 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో రోహిత్ ను ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వరించింది. పాకిస్తాన్ తో జరిగిన మ్యాచ్ లో టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. ఈ మ్యాచ్ లో బుమ్రా.. 7 ఓవర్లు వేసి 2 కీలక వికెట్లు తీశాడు. అందులో ఒక మెయిడిన్ ఓవర్ కూడా ఉంది. టోర్నీ నాల్గవ మ్యాచ్ లో.. బంగ్లాదేశ్ తో టీమిండియా మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. 103 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడటంతో కోహ్లీని ఈ అవార్డు వరించింది. న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ తో మహమ్మద్ షమీ.. ఈ టోర్నీకి ఎంట్రీ ఇచ్చాడు. ఎంట్రీ ఇవ్వడం మాములుగా లేదు. ఏకంగా 5 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 ఓవర్లలో 5 కీలక వికెట్లు తీశాడు. అంతేకాకుండా.. ఒక ఓవర్ మెయిడిన్ కూడా చేశాడు. దీంతో షమీకి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. ఇంగ్లండ్ తో జరిగిన మ్యాచ్ లో టీమిండియా కెప్టెన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 101 బంతుల్లో 87 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ టోర్నీలో రోహిత్ కు రెండో అవార్డు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో షమీ మళ్లీ చెలరేగాడు. 5 ఓవర్లు వేసి కేవలం 18 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అంతేకాకుండా అందులో ఒక మెయిడిన్ ఓవర్ ఉంది. దీంతో షమీకి రెండోసారి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్ లో విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్స్ ఆడి శతకం సాధించాడు. 121 బంతుల్లో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో కోహ్లీకి ఈ మ్యాచ్ లో రెండోసారి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. లీగ్ చివరి మ్యాచ్ టీమిండియా-నెదర్లాండ్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో శ్రేయాస్ అయ్యర్ శతకం బాదాడు. కేవలం 94 బంతుల్లోనే 128 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో అయ్యర్ ను ప్లేయర్ ఆఫ్ ది అవార్డు దక్కింది. తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఇండియా-న్యూజిలాండ్ తలపడిరది. ఈ మ్యాచ్ లో మహమ్మద్ షమీ రికార్డు సృష్టించాడు. వరల్డ్ కప్ చరిత్రలోనే ఎవరూ సాధించలేని అరుదైన ఘనతను షమీ సాధించాడు. కివీస్ బౌలర్లను కట్టడి చేయడంతో పాటు.. కీలకమైన 7 వికెట్లను తీశాడు. 9 5 ఓవర్లలో 57 పరుగులు ఇచ్చి 7 వికెట్లు సాధించాడు. దీంతో ఈ టోర్నీలోనే షమీని మూడోసారి ప్లేయర్ ఆఫ్ ది అవార్డు వరించింది.

# టీ20 జట్టుకు కెప్టెన్ అయినందుకు సంతోషిస్తున్నా



ప్రపంచ కప్ 2023లో పేలవమైన ప్రదర్శన తర్వాత.. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, జట్టులో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. మూడు ఫార్మాట్లలో రెగ్యులర్ కెప్టెన్ గా ఉన్న బాబర్ ఆజం కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇప్పుడు బాబర్ తర్వాత.. టీ20 కెప్టెన్‌గా షాహీన్ షా అఫ్రిది నియమితులయ్యాడు. షాన్ మసూద్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించారు. టీ20 జట్టుకు కెప్టెన్‌గా ప్రకటించిన తర్వాత షాహీన్ అఫ్రిదిలో భిన్నమైన ఉత్సాహం కనిపిస్తుంది. కెప్టెన్ అయిన తర్వాత.. షాహీన్ అఫ్రిది ఒక ట్వీట్‌లో ఇలా వ్రాశాడు. ''నేను జాతీయ టీ20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్నందుకు గౌరవంగా, సంతోషిస్తున్నాను. నాపై విశ్వాసం చూపినందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, అభిమానులకు ధన్యవాదాలు. జట్టు స్ఫూర్తిని కొనసాగించడానికి, క్రికెట్ మైదానంలో నా దేశానికి కీర్తిని తీసుకురావడానికి నేను నా వంతు కృషి చేస్తాను. అని తెలిపాడు. అంతేకాకుండా.. ''మా విజయం ఐక్యత, నమ్మకం నిరంతర ప్రయత్నాలలో ఉంది. మాది కేవలం జట్టు మాత్రమే కాదు, మాది సోదరభావ కుటుంబం. కలిసి మనం ఉన్నత స్థాయికి ఎదుగుతాము. '' అని షాహీన్ అఫ్రిది తెలిపాడు. 2023 ప్రపంచకప్‌లో లీగ్ దశలోనే నిష్క్రమించిన తర్వాత. పాకిస్థాన్ క్రికెట్‌లో చాలా కలకలం రేగింది. బాబర్ నేతృత్వంలోని పాకిస్థాన్ టోర్నీలో 9 లీగ్ మ్యాచ్‌లకు గాను నాలుగింటిలో మాత్రమే గెలవగలిగింది. మరోవైపు.. టోర్నీ నుంచి జట్టు నిష్క్రమించిన తర్వాత, చీఫ్ సెలక్టర్ ఇంజమామ్ ఉల్ హక్ తన పదవికి రాజీనామా చేశాడు. ఆ తర్వాత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ తర్వాత మొత్తం సెలక్షన్ కమిటీని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తొలగించింది. దీంతో బాబర్ ఆజం మూడు ఫార్మాట్లలో కెప్టెన్సీకి రాజీనామా చేశాడు.

తెలంగాణ వీణ
విజయ నిత్య తెలుగుదం

# తెలంగాణ పాలిటిక్స్ 2023







## వరల్డ్ కప్ ఫైనల్ కి చేరిన ఆసీస్

కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో హోరాహోరీగా సాగిన సెమీఫైనల్ సమరంలో చివరికి ఆస్ట్రేలియానే నెగ్గింది. ఈ లో స్కోరింగ్ మ్యాచ్ లో ఆసీస్ 3 వికెట్ల తేడాతో గెలిచింది. 213 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకునేందుకు దక్షిణాఫ్రికా ఆఖరి వరకు పోరాడింది. పలు క్యాచ్ లు జారవిడవడం సఫారీలకు ప్రతికూలంగా మారింది. వన్డే వరల్డ్ కప్ చరిత్రలో ఇంతవరకు ఫైనల్ చేరని దక్షిణాఫ్రికా మరోసారి సెమీస్ లోనే వెనుదిరిగింది. దక్షిణాఫ్రికా ఇప్పటివరకు 4 పర్యాయాలు సెమీస్ లోనే వెనుదిరిగింది. వరల్డ్ కప్ చరిత్రలో ఆసీస్ ఫైనల్ చేరడం ఇది ఎనిమిదోసారి. మరే జట్టు ఇన్నిసార్లు ఫైనల్ చేరలేదు. స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ ఈ మ్యాచ్ లో గెలిచేందుకు ఆసీస్ చాలా కష్టపడింది. కీలక దశలో వికెట్లు కోల్పోవడంతో ఓ దశలో ఆసీస్ గెలవడం కష్టమే అనిపించింది. స్కోరు పెద్దగా లేకపోయినప్పటికీ, దక్షిణాఫ్రికా బౌలర్లు ఆసీస్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన తీరు విమర్శకులను సైతం ఆకట్టుకుంది. అయితే లక్ష్యం చిన్నది కావడంతో ఆసీస్ నే విజయలక్ష్మి వరించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 49.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనలో ఆసీస్ 47.2 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసి విజయం అందుకుంది. ఆసీస్ ఇన్నింగ్స్ చూస్తే ట్రావిస్ హెడ్ 62, డేవిడ్ వార్నర్ 29, స్టీవ్ స్మిత్ 30, లబుషేన్ 18, జోష్ ఇంగ్లిస్ 28, స్టార్క్ 16 (నాటౌట్), పాట్ కమిన్స్ 14 (నాటౌట్) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ కోట్జీ 2, తబ్రైజ్ షంసీ 2, రబాడా 1, మార్ క్రమ్ 1, కేశవ్ మహరాజ్ 1 వికెట్ తీశారు. ఈ విజయంతో వరల్డ్ కప్ ఫైనల్ చేరిన ఆసీస్ టైటిల్ కోసం టీమిండియాతో తలపడనుంది. ఈ నెల 19న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. నిన్న జరిగిన తొలి సెమీఫైనల్లో టీమిండియా 70 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ను ఓడించి ఫైనల్ చేరిన సంగతి తెలిసిందే. కాగా, వన్డే వరల్డ్ కప్ చరిత్రలో ఆసీస్ ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 5 సార్లు విజేతగా నిలవగా, టీమిండియా రెండు పర్యాయాలు కప్ నెగ్గింది.

## కేసీఆర్ పాలనలో ఊరంతా ఆదర్శ రైతులే

**కర్నాటకలో కాంగ్రెస్ హామీలు అమలు చేయడం లేదు**
**జహీరాబాద్ హద్నూరులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో**
**హరీశ్‌రావు**



తెలంగాణ వీణ , హైదరాబాద్,: కాంగ్రెస్ హయాంలో గ్రామానికో ఒకరిద్దరు ఆదర్శ రైతులుండేవారని.. కేసీఆర్ పాలనలో ఊరంతా ఆదర్శ రైతులేనని మంత్రి హరీశ్‌రావు అన్నారు. జహీరాబాద్ హద్నూరులో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ కర్నాటకలో ఐదు గ్యారెంటీలు ఇచ్చి ఐదునెలలైందని.. ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి ఐదుగంటలే కరెంటు వస్తుందని.. సెల్‌ఫోన్ ఛార్జింగ్ కూడా పెట్టుకోలేక జనం ఇబ్బందులుపడుతున్నారని ఆరోపించారు. కటక వేస్తే వచ్చే కరెంట్ కావాలో.. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. కర్ణాటకలో పెన్షన్ రూ.600 ఇస్తున్నారని.. కల్యాణలక్ష్మి అక్కడ అమలులో లేదన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ హామీలు అమలు చేయడం లేదని.. గెలవని తెలంగాణలో హామీలు ఇస్తున్నారని విమర్శించారు. ఎకరాకు రూ.16వేల రైతుబంధును గెలిచాక ఇవ్వబోతున్నామన్నారు. కాంగ్రెస్‌కు ఓటేయొద్దని కర్ణాటక ప్రజలు లబోదిబోమంటున్నారన్నారు. బీజేపీ ఉండగా.. ఏడు గంటలు ఉండగా.. కాంగ్రెస్ ఐదుగంటల కరెంటు ఇస్తుందన్న ఆయన.. రైతుల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందన్నారు. ఐదుగంటల కరెంటు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటువేయాలని.. 24 గంటలు కావాలంటే బీఆర్ఎస్‌కే ఓటు వేయాలన్నారు. ఎన్నికల్లో గెలవగానే సన్నబియ్యం ఇవ్వబోతున్నామని.. జనవరి నెల నుంచి అసైన్డ్ భూములకు పట్టా ఇచ్చి హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్య శ్రీని 15లక్షలకు పెంచబోతున్నామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు రూ.3వేలు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. జహీరాబాద్‌కు కాంగ్రెస్ పాపంగా మారిందని.. 12సార్లు గెలిచినా చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నేనురాను బిడ్డో సర్కారు దవాఖానకు అంటే.. నేడు పోదాం పద సర్కారు దవాఖానకు అంటున్నారన్నారు. డయాలసిస్ సేవలు, ఐసీయూ వార్డులు ప్రభుత్వ దవాఖానాల్లో తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి రాగానే అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ ది పేగు బంధం

**నియమకాలు, ప్రాజెక్టులపై కేసులు వేస్తూ**
**నంగనాచిలా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్**
**రాహుల్ గాంధీ మొహబ్బత్ కా దుకాణ్ అంటే...**
**రేటెంత రెడ్డి సీట్లు అమ్మే దుకాణం తెరిచారు**
**సీఎం కేసీఆర్ కంటే గొప్పగా ఆలోచన**
**చేసేవారు, పనిచేసేవారు ఎవరూ లేరు**
**వెల్లుల్ల, ఇబ్రహీంపట్నం ఎన్నికల ప్రచారంలో**
**పాల్గొన్న కల్వకుంట్ల కవిత**



తెలంగాణ వీణ ,కోరుట్ల: కాంగ్రెస్ పార్టీని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు అన్ని రంగులు మార్చుతారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు మండిపడ్డారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ పార్టీది పేగు బంధమని స్పష్టం చేశారు. తెలంగాణను పుట్టించిందే సీఎం కేసీఆర్ అని, ఆ తర్వాత రైతు బంధు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మిని పుట్టించిందే సీఎం కేసీఆర్ అని వివరించారు. నియామకాలపై, ప్రాజెక్టులపై కాంగ్రెస్ పార్టీ వాళ్లు కేసులు వేస్తూ మళ్లీ ఏమీ తెలియనట్టు నంగనాచిలా గ్రామాల్లోకి వచ్చి సీఎం కేసీఆర్ పై ఆరోపణలు చేస్తారని ధ్వజమెత్తారు.కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తో కలిసి కవిత గారు వెల్లుల్ల గ్రామంలో, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ “ఎన్నికలప్పుడే రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి వస్తారు. అందుకే ఆయనకు నేను ఎలక్షన్ గాంధీ అని పేరు పెట్టాను. ఆయన హిందీలో మొహబ్బత్ కా దుకాణ్ (ప్రేమను పంచుతాం) అని హిందీలో అంటే... ఇక్కడ హిందీ రాని రేటెంత రేవంత్ రెడ్డి రాహుల్ దుకాణ్ అంటున్నారని దుకాణం తెరిచి సీట్లన్ని అమ్ముకున్నారు. ” అని వ్యాఖ్యానించారు. వచ్చేది సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాబట్టి ఇక్కడ బీజేపీ గెలిచినా లాభం లేదని, బీజేపీ అభ్యర్థి గెలిచినా ఒంటి కొమ్ము సొంటికాయలా ఉంటారు కానీ అధికారంలోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీతో ఒక అణాపైసా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. 50 ఏళ్లకుపైగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమీ చేయలేదని, మహిళలకు బీడీల గతి పట్టించిందే కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. వాట్సప్ లో వచ్చే మెసేజీలను నమ్మవద్దని యువతకు సూచించారు. తెలంగాణ హక్కుల కోసం నిరంతరం కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.మంచి రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. 1969లో తెలంగాణ కావాలని అడిగితే 369 మందిని కాంగ్రెస్ పార్టీ కాల్చిచంపిందని, 2009 సీఎం కేసీఆర్ దీక్ష చేస్తే తెలంగాణను కాంగ్రెస్ పార్టీ చచ్చినట్టు ఇచ్చిందని వివరించారు. మనల్ని కష్టపెట్టిన వారికి ఓటేస్తే మోసపోతామని అన్నారు.కేసీఆర్ బీమా పథకాన్ని బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని, అటువంటి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. మంచి చేస్తున్నవాళ్లను కాదని ఇతరుల వైపు చూడవద్దని కోరారు. సీఎం కేసీఆర్ కంటే గొప్పగా ఆలోచన చేసేవారు, పనిచేసేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. రైతులను అవమానించే రేవంత్ రెడ్డి రైతుల గురించి ఏం ఆలోచన చేస్తారు ? అని అడిగారు. ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారని, ధరణి తీసేస్తే రైతు బంధు రాదని, ధాన్యం కొనుగోలు డబ్బులూ రావని స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదని ఉమ్మడి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, అలాంటి అపోహలను పటాపంచలు చేసి దేశంలోనే తెలంగాణను సీఎం కేసీఆర్ అగ్రగామిగా నిలిపారన్నారు. సీఎం కేసీఆర్ కష్టపడకపోతే 24 గంటల కరెంటు రాకపోతుండేనని, 24 గంటల పాటు కరెంటు వస్తుందంటే దాని వెనుక సీఎం కేసీఆర్ చెమట, రక్తం, మేధస్సు, కష్టం దాగి ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. మూడు గంటల పాటే కరెంటు చాలని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఈ నేపథ్యంలో తప్పుడు పార్టీకి ఓటేస్తే కరెంటు గుల్ల వుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్నాటకలో అదే పరిస్థితి నెలకుందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ కష్టపడ్డారు కాబట్టి పేద ప్రజల పట్ల ఆలోచన ఉంది కాబట్టి రైతన్నల బాగు కోసం కృషి చేశారు కాబట్టి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదాన్ని సీఎం కేసీఆర్ పూర్తిగా సాకారం చూస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 73 లక్షల ఎకరాలకు నేరుగా సాగునీరు అందిస్తున్నామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పూర్తయితే మరో 50 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయని వివరించారు. గ్రామాల్లోకి వరదలా నిధులు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగ కల్పనలోనూ తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని తెలియజేశారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయని, ఇప్పటికే లక్షా 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి దాదాపు 22 వేల ప్రైవేటు కంపెనీలు వచ్చాయని, దాంతో 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.

**కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లోకి పోనివ్వొద్దు**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లోకి పోనివ్వవద్దని, తెలంగాణను తెర్లు చేసుకోవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజల బతుకులు బాగుంటాయని చెప్పారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గెలిస్తే కేవలం ఆ పార్టీలు మాత్రమే గెలుస్తాయని, కాబట్టి కారు గుర్తుకు ఓటేసి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు గెలవాలని తేల్చి చెప్పారు. గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కవిత బండలింగాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ..గ్రామాల్లో చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని తెలిపారు. ‘‘చెరువు ఎండిపోయినప్పుడు చెరువును విడిచిపెట్టి కప్పలు వెళ్లిపోతాయి. కానీ చేపలు మాత్రం చెరువు నిండినా ఎండినా అక్కడే ఉంటాయి. బీఆర్ ఎస్ పార్టీ వాళ్లు చేపల్లాంటి వాళ్లు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు కప్పల వంటి వాళ్లు’’ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం బీజేపీ ఎప్పుడూ మాట్లాడలేదని, సీఎం కేసీఆర్ దీక్ష చేసేంత వరకు ఒక్కరు మాట్లాడలేదని విమర్శించారు. వాళ్ల మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నామని స్పష్టం చేశారు. చెరువులు ఎండిన నాడు ప్రజలతో బీఆర్ఎస్ ఉందని, ఇప్పుడు చెరువులు నిండిననాడు కూడా ప్రజలతోనే బీఆర్ఎస్ ఉందని వివరించారు. కష్టంలో ఉన్నప్పుడు మనతో ఉంటేనే మనవాడు అవుతారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దని, బీడీ కార్మికుల పెన్షన్లకు కటాఫ్ డేట్ తీసేస్తామని సీఎం కేసీఆర్ అన్నారని, కాబట్టి ఎన్నికల తర్వాత బీడీ కార్మికులందరికీ పెన్షన్లు వస్తాయని చెప్పారు. అన్ని వర్గాల వారికి సీఎం కేసీఆర్ మద్దతిస్తున్నారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపరీతంగా గ్యాస్ సిలిండర్ ధరలను పెంచితే దాన్ని తగ్గించడానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, రూ. 400 కే సిలిండర్ ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. బీఆర్ఎస్ వాళ్ల తలకాయ తీసేయాలని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఇవేం మాటలు. ఎందుకు ఇలా మాట్లాడుతున్నారు. మాకు మర్యాద ఉన్నది. వాళ్లకు మర్యాద లేదు.’’ అని వ్యాఖ్యానించారు. రైతుబంధు మొత్తాన్ని పెంచాలని కూడా సీఎం కేసీఆర్ సంకల్పించారన్నారు. బీఆర్ఎస్ గెలిస్తే మంచి భవిష్యత్తు బాగుంటుందని, తెచ్చుకున్న తెలంగాణను తెర్లు చేసుకోవద్దని, తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీర్వాదంతో దక్షిణ భారత దేశంలో తొలిసారి హ్యాట్రిక్ సీఎం అయ్యి కేసీఆర్ రికార్డు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సంజయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, ఎంపీపీ సాయి రెడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు చూసి ఆదరించండి



బీరూపూర్, తెలంగాణ వీణ : బీరుపూర్, నర్సింహుల పల్లే, కందేనకుంట, కండ్లపల్లి, చర్లపల్లి, రంగసాగర్, మంగేల, కమ్మునూర్, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను, బిఆర్ఎస్ పార్టీ అమలు చేయనున్న మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మండలాన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలుపుతూ ప్రజలను ఓటు వేయాలని సంజయ్ కుమార్ అభ్యర్థించారు. బీరుపూర్ మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ, డబుల్ రోడ్డు నిర్మాణం, నాయకపుగూడెం గ్రామ పంచాయితీగా, ఎస్సి కాలనీ మోతినగర్ ను గ్రామ పంచాయతీలగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి ఎన్నికల ఇంచార్జి గొడిసెల రాజేశం గౌడ్ ప్రసంగిస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రైతుబందు, రైతుభిమా, కళ్యాణలక్ష్మి , షాధిముభారక్, గృహాలక్ష్మి , పెన్షన్లు, డ్రైనేజీలు, సీసీరోడ్లు, డబుల్ బెడ్రూమ్, స్కూల్స్, కాలేజీల అభివృద్ధి 24 గంటల నిరంతర కరంటు, పండుతున్న పంటలు, సర్కారు బడుల్లో మౌళిక వసతులు, ఇంగ్లీష్ మీడియంలో చదువులు, సన్న బియ్యంతో మద్యాహ్న భోజనం, కుల సంఘ భవనాలు సర్కారు బడి, ఆలయాలు పుట్టిన పిల్లల నుండి ఆడబిడ్డల వివాహం వరకు తదితర సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గూర్చి వివరించి బీరుపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం అని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను ఉద్దేశించి రాజేశం గౌడ్ అభ్యర్థించారు. అనంతరం బీరుపూర్ కు చెందిన 10 మంది, కండ్లపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు దోసరపు మహేష్, గణేష్ 12 మంది యువకులు, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ సర్పంచ్ పర్వతం రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువా వేసి ఎమ్మెల్యే సంజయ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ ఛైర్మెన్ డాక్టర్ చంద్రశేకర్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, పార్టీ ప్రెసిడెంట్ నారపాక రమేష్, గ్రామాల సర్పంచులు గర్వ కుర్తి శిల్పారమేష్, రిక్కల ప్రభాకట్, అజ్మీరా ప్రభాకర్, బోడ స్వప్నసాగర్, చుంచు శరధనరేందర్, బందెల మారియా, చిక్రం సుగుణ, నల్ల మహిపాల్ రెడ్డి, ఎంపీ టీసీ ఎడ్ల సృజన సుసీన్, గ్రామాధ్యక్షులు పుదూరి సుధా కర్, సుధ నారాయణ, ఉప సర్పంచ్ ఎనుమట్ల హరీష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జననేత దుద్దిల్ల శ్రీధర్ బాబుకు జన నీరాజనాలు



మంథని, తెలంగాణ వీణ : మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ గాలి వీస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలు పల్లె పల్లెనా బ్రహ్మరథం పడుతున్నారు. ఉన్నత విద్యావంతుడిగా, సౌమ్యుడిగా, జననేత గా కీర్తి గడించిన దుద్దిళ్ల కు జనం నీరాజనాలు పడుతున్నారు. జేఎన్టీయూ ఐటిఐ పాలిటెక్నిక్ నిరుద్యోగులకు శిక్షణ తరగతులు నియోజకవర్గంలో విద్యా రంగానికి పెద్ద పీట వేసిన ఘనత శ్రీధర్ బాబు దని ప్రజలు విద్యావేత్తలు కొనియాడుతున్నారు. తన ప్రతిభా పాటవాలతో స్వయంకృషితో ఏఐసీసీ కార్యదర్శిగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఎదిగిన జాతీయ నేతగా హారతులు అందుకుంటున్నారు.తన తండ్రి స్వర్గీయ ధుద్దిల్ల శ్రీపాదరావు ఆశయ సాధనకు కృషి చేస్తున్న నిత్య కృషి వలునిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్నారు. తన తండ్రి అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు తన అభిమానులు కాంగ్రెస్ కు పెట్టని కోట గోడలా నిలుస్తున్నారు. అదేవిధంగా ఎక్కడ ఉన్న నియోజకవర్గ ప్రజలను తన గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటున్నారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని ప్రార్థిస్తూ ప్రజల విశ్వాసాన్ని ప్రజల పరుచుకుంటూ పేదల పక్షపాతిగా అభిమానం చూరగొంటున్నారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఆరవసారి పోటీ చేస్తూ విజయ తీరాల వైపు ప్రయాణిస్తున్నారు. ఎందరు పోటీలో ఉన్న ఆజాతశత్రువుగా ముందుకు సాగిపోతున్నారు. కాంగ్రెస్ రైతు మహిళా బీసీ మైనారిటీ డిక్లరేషన్లు రాహుల్ గాంధీ విజయభేరి యాత్ర మంథని కాంగ్రెస్ పార్టీ లీడర్ లో జోష్ నింపాయి. దీనికి తోడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలు శ్రీధర్ బాబుకు గెలుపు నల్లేరు మీద నడకలా మారింది. ఇదే ఊపును కొనసాగించడానికి అర్ధరాత్రి దాటి తెల్లవారుజాము మూడు గంటల వరకు ప్రజలతో మమేకం అవుతున్నారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపు ఖాయమని పార్టీ శ్రేణులు చెబుతున్నారు. శ్రీధర్ బాబు విజన్ ఉన్న నాయకుడని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు తమ జీవితాల్లో వెలుగులు నింపుతాయని ప్రజలు నమ్ముతున్నారు. పాలకుర్తి నుంచి పలిమెల వరకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల గురించి మహిళా ఓటర్లు చర్చించుకుంటున్నారు కొత్త ఓటర్లుగా నమోదైన యువత కాంగ్రెస్ పార్టీ తమకు న్యాయం చేస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. తూర్పు మండలాల్లో కాంగ్రెస్ కంచుకోట చెక్కుచెదరకుండా ఉందని ఎందరు వచ్చిన బద్దలు కొట్టలేరనే ధీమాతో శ్రీధర్ బాబు ఉన్నారు.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written